నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## శ్రీ పరాభవ నామ సంవత్సర

# పంచాంగం

2026-2027



శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ పరాభవ నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
ఈ సంవత్సరం మీకు అన్నింటా జయం చేకూర్చాలని
'సూర్య' తెలుగు దినపత్రిక మనసారా ఆకాంక్షిస్తున్నది.
ఈ యేడాది మీరు తలపెట్టే ప్రతి పనిలోనూ విజయం చేకూరాలని,
మీరంతా ఆయురారోగ్యాలతో కలకాలం ఆనందంగా వర్ధిల్లాలని
సాటివారికి సాయపడేతత్వం అలవరచుకొని నవసమాజం వెల్లివిరిసేలా
అంతా భాగస్వాములై మానవసేవే మాధవసేవ సార్ధకం చేసేందుకు
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆలంబన కావాలని
మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.
ఇట్లు
నూకారపు సూర్యప్రకాశ రావు
చైర్మన్, 'సూర్య' దినపత్రిక

ఓం
శ్రీరస్తు　　శుభమస్తు　　అవిఘ్నమస్తు

ॐ

**2026**　　**2027**



# శ్రీ పరాభవ నామ సం॥ర
# ఈడ్పుగంటివారి పంచాంగము




## పంచాంగకర్త

**జ్యోతిష మహోపాధ్యాయ, వాస్తు సిద్ధాంత శిరోమణి**

**విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి, తొలి మహిళా జ్యోతిష వాస్తు శాస్త్ర పట్టభద్ర, పంచాంగ కర్త**

## డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి స్వర్ణకంకణ, త్రిస్వర్ణపతక గ్రహీత

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఎడ్., ఎం.ఏ. (తెలుగు), ఎం.ఏ. (సంస్కృతం), ఎం.ఏ. (తత్త్వశాస్త్రము), ఎం.ఏ (జ్యోతిషం – గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం)
పిజి డిప్లమో (జ్యోతిర్వైద్యం–గోల్డ్‌మెడల్), పిజి డిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిజి డిప్లమో (ప్రొఫెషనల్ కౌన్సెలింగ్), ఎం.ఫిల్., పిహెచ్.డి (జ్యోతిషం – గోల్డ్‌మెడల్)




**పద్మముఖి జ్యోతిర్వాస్తు నిలయము**

2-2-1144/19/సి-101, శ్రీనివాస రెసిడెన్సి, బ్యాంక్ ఆఫ్ బరోడా ఏ.టి.ఎమ్. లేన్, న్యూనల్లకుంట, శివంరోడ్, హైదరాబాద్-500 044.
www.padmamukhi.com, e-mail: padma.suryapaper@gmail.com, **Mobile : 93930 07560**



# మేషరాశి :

**నామ నక్షత్రములు:** చూ,చే,చొ,లా,లీ,లూ,లే,లో,ఆ
**జన్మ నక్షత్రములు:**
అశ్విని 1,2,3,4 పాదములు,
భరణి 1,2,3,4 పాదములు, కృత్తిక 1వ పాదము

| ఆదాయం 11 - వ్యయం 05 | రాజపూజ్యం 02 - అవమానం 04 |
|---|---|

స్వస్తి(శ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరములో భాగ్యధిపతి, వ్యయధిపతి అయిన దేవ గురుడు ఈ రాశి వారికి ఈ సంవత్సరం ప్రారంభం నుంచి జూన్ 1 వరకు తృతీయ స్థానమైన మిధున రాశిలో, తదుపరి కర్కాటక రాశిలో, అక్టోబర్ 31 నుంచి జనవరి వరకు సింహ రాశిలో, తిరిగి కర్కాటక రాశిలో సంవత్సరాంతం వరకు సంచారము చేయను, దశమ, లాభాధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుండి సంవత్సరాంతము వరకు వ్యయ స్థానములో సంచరించును. రాహు కేతువులు సంవత్సరము ప్రారంభమునుండి డిసెంబర్ 5 వరకూ లాభ పంచమ స్థానాలలో, తదుపరి సంవత్సరాంతం వరకు దశమ చతుర్థ స్థానములలో సంచారము చేయును.

గురు తృతీయ రాశి అయిన మిధునములో ప్రవేశం వలన, అది శత్రు క్షేత్రము కావడం వల్ల మానసిక ప్రశాంతత, సజ్జనుల సహకారం తగ్గుతుంది. అవసరమైన సమయంలో కమ్యూనికేషన్ లోపాలు. సప్తమ స్థానమైన తులారాశిని పంచమ దృష్టితో చూడడం వల్ల అది శత్రు క్షేత్రం కావడం వల్ల భాగస్వామ్య వ్యవహారాలలో, సాంఘిక స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి జీవిత భాగస్వామితో అపార్థాలు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, జాగ్రత్తగా వ్యవహరించాలి. నవమ స్థానమైన ధనస్సు రాశిని సప్తమ దృష్టితో వీక్షించడం వల్ల, అది ఆస్వతంత్ర రాశి కావడం వల్ల పుణ్యబలం పెంచుకునే దిశగా కృషి చేస్తూ, తండ్రి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఉన్నత విద్య, సామాజిక సేవ, సంతృప్తి సంబంధ విషయాలు సామాన్య ఫలితాలు ఇస్తాయి. నవమ దృష్టితో లాభ స్థానమైన కుంభరాశిని దర్శించడం వల్ల, మిత్ర క్షేత్రం కాదు కనుక రావలసిన లాభాలు ఆలస్యంగా రావడం వల్ల అవసరానికి అందకపోవడం వల్ల ఇబ్బందికరంగా ఉంటుంది.

మేష రాశి వారికి నవమాధిపతి వ్యయాధిపతి అయిన గురుడు చతుర్థ స్థానమైన కర్కాటక రాశిలోకి ప్రవేశించటం వల్ల అది ఉచ్ఛ రాసి కూడా కావటం వల్ల ఈ రాశి వారికి పూర్వీకుల ఆస్తి విషయంలోనూ విద్యాపరమైన అంశాలలోనూ తల్లి యొక్క ప్రేమనురాగాల విషయంలోనూ గృహ వాతావరణంలోనూ విద్య సంబంధించిన అంశాల్లోనూ అనుకూలమైన వాతావరణానికి అవకాశం లభిస్తుంది. అలాగే స్థిరాస్తులను పెంపొందించుకోవడానికి నూతన గృహ వాహనాలకొరకు ధనాన్ని అధికంగా ఖర్చేస్తారు. ఆ నేపథ్యంలో నూతన మిత్రులు ఏర్పడతారు వారిసహకారంతో ముందుకు వెళ్లడానికి చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం కూడా చాలా వరకు అనుకూలంగా ఉండే అవకాశం కనబడుతోంది. అలాగే వ్యక్తిగత శ్రద్ధ హెూద మొదలైనవి పెరుగుతాయి, వృత్తిపరమైన విషయాలు కూడా చాలా వరకు అనుకూలంగా ఉంటాయి. వృత్తిపరంగా బాధ్యతలు గౌరవం పెరుగుతాయి. అలాగే దూర ప్రయాణాలకు అవకాశం ఉంది దూర ప్రదేశాలలో ఉన్నత విద్య కొరకు వృత్తి కొరకు చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ముఖ్యంగా వృత్తికి సంబంధించిన విషయాలలోనూ స్థిరాస్తులకు సంబంధించిన అంశాలలోనూ అనుకూలమైన ఫలితాలకు అవకాశం ఉంది.

గురుని సింహరాశి ప్రవేశం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడంవల్ల నవంబర్ నుంచి జనవరి దాకా సంతానం అభివృద్ధికరంగా ఉంటుంది దైవభక్తి పెరుగుతుంది మంచి ఆలోచనలు చేస్తారు సృజనాత్మకత పెరుగుతుంది. స్వక్షేత్రమైన నవమాన్ని దర్శించడం వల్ల తీర్థయాత్ర చేస్తారు పుణ్యబలం పెరుగుతుంది ఉన్నత విద్య సంతాన అభివృద్ధి ఆనందాన్నిస్తుంది. లాభాన్ని దర్శించడం వల్ల అది సమ స్థానం కావడం వల్ల రావలసిన

ధనము అందుతుంది ధనాన్ని సద్వినియోగ పరచుకోవడానికి జాగ్రత్త వహించాలి. జన్మరాశిని దర్శించడం వల్ల, అది మిత్ర క్షేత్రం కావడం వల్ల స్వభావంలో అనుకూలమైన మార్పులు గౌరవం పెరుగుతుంది, శ్రమకి తగిన గుర్తింపు లభిస్తుంది.

శని భగవానుడు 12వ స్థాన ప్రవేశం వల్ల, ఏలి నాటి శని ప్రారంభం మరియు ఆర్థిక అంశాలలో ముఖ్యముగా కొత్త వ్యక్తులతో అమ్మకాలు కొనుగోలు మొదలైన అంశాలలో మోసాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ద్వితీయ స్థానమైన వృషభ రాశిని తృతీయ దృష్టితో దర్శించటం వల్ల అది మిత్ర క్షేత్రము కావడంవల్ల మాట విలువ తగ్గుతుంది, అపార్థాలకు అవకాశం ఉంటుంది. అయినప్పటికీ సర్దుకుపోయే అవకాశాలు ఉన్నాయి. షష్ఠస్థానమైన కన్యారాశిని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల శత్రువులు, మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి చేసే ప్రయత్నాలలో ఆలస్యాలు జరగడం వల్ల అది మీకు అనుకూలతనే చూపిస్తుంది. రోగనిరోధక శక్తి అనుకూలంగా ఉంటుంది. నవమ స్థానమైన ధనస్సు రాశిని దృష్టితో దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల తండ్రి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. అసంతృప్తిని అధిగమించే విధంగా పుణ్యబలం పెంచుకోవాలి. ఆధ్యాత్మిక సాధనలో ఆటంకాలు.

రాహు కేతువులు 11,5 స్థానాల్లో ప్రవేశించడం వల్ల రావలసిన సొమ్ములు చేతికి అందుతాయి, వ్యర్థం కాకుండా ప్రణాళిక పరంగా ముందుకు వెళ్ళడానికి చేసే ప్రయత్నాలలో, శని యొక్క ప్రభావంతో మోసగించేవారు అధికంగా ఉండడం వల్ల వారు ఆశపెట్టే అవకాశం అధికంగా ఉంది. అధిగమించడానికి సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయ నమః శ్లోకాన్ని చేసు కొనుట మంచిది. పంచమకేతు వలన ఆలోచనలలో చికాకుల అధికంగా ఉంటాయి. మానసిక అనారోగ్యాలు కలగకుండా జాగ్రత్త తీసుకోవాలి. దూర్వాయుగ్మములతో గణపతి పూజ చేసుకొనుట మంచిది.

రాహు కేతువులు దశమ చతుర్ధ స్థానములలో సంచరించేటప్పుడు వృత్తిలో స్థానచలనములకు అవకాశం, అధికంగా ఉంటుంది ఫలితం తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా కేతువు చతుర్థములో ఉన్నప్పుడు వైరాగ్యాన్ని చికాకును సుఖరాహిత్యాన్ని కలిగించే అవకాశాలు, తల్లి ఆరోగ్య విషయంలో శ్రద్ధ, విద్యార్థులలో విద్యావిఘ్నాలకు అవకాశాలు. గృహ నిర్మాణాలు, కొనుగోలు వాయిదా వేయడం మంచిది. విఘ్నేశ్వర ఆరాధన మంచి ఫలితాన్ని ఇస్తుంది.

సంవత్సరం ప్రారంభంలోలాభ స్థానమైన కుంభరాశిలో కుజుప్రవేశ వలన వ్యాపార సంబంధమైనలాభాల విషయంలో అనుకూలతలు, వ్యక్తుల సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. వ్యాపార విస్తరణ ఆలోచనలు. కుజుడు వ్యయస్థానములో వుండుట వలన ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, తోడ పుట్టిన వారు మిత్రులు ఘర్షణలకు దూరంగా ఉండాలి.

కుజుడు జన్మస్థానంలో వుండుట వలన కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. శరీరానికి సంబంధించిన బాధలు సూచన, వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో నష్టాలు వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి.

కుజుడు ద్వితీయ స్థానం ఉండుటవలన సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు, ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. కంటి, పంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కోపం పెరుగుతుంది. ఆకస్మిక ధన వ్యయము, భూమి అమ్మడం వలన ధనం చేతికి రావడం అవకాశాలు.

కుజుడు తృతీయ స్థానములో ఉండుటవలన వారసత్వ ఆస్తుల అమ్మకం, వాటాలు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు, క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయి. చతుర్ధ స్థానమైన కర్కాటక రాశిలో అర్ధాష్టమ కుజ ప్రభావము వలన, అందునా నీచరాశి కావడం వల్ల స్వార్ధాదులకు తావివ్వకుండా వ్యక్తిగత అంశాలలో, తల్లి ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము. విద్యార్థులు విద్య పరమైన అంశములు లో శ్రద్ధ పెంచుకోవాలి, గృహ, వ్యవసాయ విషయములలో ఇబ్బందులు, వాహనముల చికాకులు. సమయానికి ఆహారస్వీకరణ అవసరము.

పంచమస్థానమైన సింహరాశిలో కుజుడు ప్రవేశించడం అది మిత్ర క్షేత్రం కావడం వల్ల సంతాన విద్యాభివృద్ధి విషయాలలో, పెట్టుబడుల అంశాలలో తల్లితండ్రులతో సంప్రదించి ముందుకు పెడతారు. విద్యార్థులకు సృజనాత్మక పెరుగుతుంది. అయినప్పటికీ సంతానంతో అభిప్రాయ బేధాలు రాకుండా ముందుకు వెళ్లాలి.

**పరిహారములు:** ఏలి నాటి శని దోష నివారణకి తగు నివారణలు, రాహుకేతువులకి సంబంధించి విద్యార్థులకి ముఖ్యంగా దుర్గాదేవి ఆరాధన, గణేష నమస్తుభ్యం ఆరోగ్యం దేహమే సదా శ్లోకాలు, చండీ హోమము, మంగళవారం నియమములు. సంకష్ట హరచవితి నియమములు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు

✦ ✦ ✦



# వృషభరాశి :

**నామ నక్షత్రములు:** ఈ,ఊ,ఎ,ఓ,వా,వీ,వూ,వె,వో

**జన్మ నక్షత్రములు:** కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి 1,2,3,4 పాదములు, మృగశిర 1,2 పాదములు

| ఆదాయం 05 - వ్యయం 14 | రాజపూజ్యం 05 - అవమానం 04 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర ములో అష్టమ, లాభాధిపతి దేవగురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభం నుంచి జూన్ ఒకటివరకు ద్వితీయ స్థానం మిథున రాశిలో తదుపరి తృతీయ స్థానం కర్కాటక రాశిలో అక్టోబర్ 31 వరకు, తదుపరి చతుర్ధ స్థానమైన సింహరాశిలో జనవరి వరకు, మరల సంవత్సరాంతం వరకూ తృతీయ రాశి అయిన కర్కాటక రాశిలో సంచారం.నవమ, రాజ్యాధిపతి అయిన శని భగవానుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు లాభ స్థానములోనూ, రాహు కేతువులు సంవత్సరం ప్రారంభం నుంచి డిసెంబర్ 5 వరకు దశమ, చతుర్ధ స్థానంలోనూ, తదుపరి సంవత్సరాంతం వరకు నవమ తృతీయ స్థానంలో సంచరించును.

గ్రహగతులను పరిశీలించగా గురుడు ద్వితీయ స్థానం అయిన మిథున రాశిలో ప్రవేశించడం వల్ల, అది శత్రు క్షేత్రం కావడం వల్ల మాటలు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. యదార్ధంగా మాట్లాడటం వల్ల కూడా కొన్నిసార్లు ఇబ్బందులు సంభవించవచ్చు. ఆర్థిక విషయాలు, వాగ్దానాలు చేస్తే నిలబట్టుకునే విషయం ఇబ్బందిగా ఉంటుంది.

షష్ఠ స్థానమైన తులారాశి పంచమ దృష్టితో దర్శించడం వల్ల అది శత్రు క్షేత్రం కావడం వల్ల శత్రు రోగ రుణములు విషయాలలో జాగ్రత్తలు తీసుకొనవలెను. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి పెంచుకోవాలి, రుణములు సమయానికి తీర్చుట,

ఇతరులపై విజయం సాధించే అంశంలో చేసే కృషి అధికంగా ఉంటుంది. కృషిశీలత పెరుగుతుంది.

గురుడు అష్టమ స్థానమైన ధనస్సు రాశిని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల అది స్వక్షేత్రం అయినప్పటికీ అస్వతంత్ర క్షేత్రము కావడం వల్ల ఆరోగ్య సంబంధమైన విషయాలలోనూ, ఆకస్మిక ఖర్చుల విషయాలలోనూ, విమర్శలు అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దశమ స్థానమైన కుంభాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల వృత్తికి సంబంధించిన విషయాలలో శ్రమ బాధ్యతలు అధికంగా ఉన్నప్పటికీ గౌరవం పెరుగుతుంది.

గురువు తృతీయ రాశి కర్కాటకములో ప్రవేశం వలన అది ఉచ్చ రాశి కావడం వల్ల కమ్యూనికేషన్ సజ్జన సహకారం మానసిక ప్రశాంతత మొదలైన విషయాలు సామాన్య ఫలితాలను ఇస్తాయి. తోబుట్టువులతో, మిత్రులతో సంబంధాలు, ప్రయాణ విషయాలు మిశ్రమంగా వెళ్తాయి.

సప్తమ స్థానమైన వృశ్చిక రాశిని పంచమ దృష్టితో దర్శించడం వల్ల, అది మిత్ర క్షేత్రం కావడం వల్ల సాంఘిక సంబంధాలు, వ్యాపార వ్యవహారాలు, జీవిత భాగస్వామి తో అనుకూలంగా ఉంటుంది. నవమ స్థానమైన మకర రాశిని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల అది నీచరాశి కావడంవల్ల తండ్రి యొక్క ఆరోగ్య విషయంలో స్వార్ధాధులు లోబడకుండా తగిన శ్రద్ధ తీసుకుంటూ ముందుకు వెళ్లాలి. లాభ స్థానమైన మీనరాశిని నవమదృష్టితో దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల ఆశించిన లాభాలు అందుకుంటారు. అయినప్పటికీ వాటిని తగిన విధంగా ఖర్చు చేయడం విషయంలో ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లినట్లయితే ప్రయోజనాలు చేకూరతాయి.

అష్టమ లాభాధిపతి అయిన గురుడు చతుర్ద స్థానమైన సింహరాశిలో ప్రవేశించడం వల్ల నవంబర్ నుంచి జనవరి వరకు గృహసౌఖ్యం సామాన్యం, కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి **చింతామణి గృహాంతస్థ శ్రీమన్నగరనాయక** జపం చేసుకొని ముందుకు వెళ్లడం మేలు. అష్టమ స్థానాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రమే కావడం వల్ల ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. పూర్వము కన్నా మెరుగు పడుతుంది. దశమాన్ని దర్శించటం అది సమ స్థానం కావడం వల్ల వృత్తిలో కొంత గౌరవం అభివృద్ధి. 12వ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల మంచి ఖర్చులు చేస్తారు. పుణ్యప్రదంగా ఉంటాయి.

శనీశ్వరుడు యోగ కారకుడుగా లాభ స్థానంలోకి వచ్చిన అది సమక్షేత్రం కనుక లభించవలసినవి ఆలస్యంగా లాభిస్తాయి, సమయానికి అందటం కష్టం. లగ్నాన్ని చూడటం వలన, మిత్ర క్షేత్రమే కనుక బద్ధకం పెరుగుతుంది,దాన్ని సుఖంగా భావిస్తారు. పంచమ స్థానాన్ని చూడడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల ఆలోచనలు ప్రయోజనాత్మకంగా ఉన్నప్పటికీ తెమలడం కష్టం. పనులు ఆలోచనలు ఆలస్యం అయినా మంచి నిర్ణయం తీసుకుంటారు కనుక ఇబ్బంది ఎదుర్కోరు. అష్టమ స్థానాన్ని దర్శించడం వల్ల ఆరోగ్య విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. అనుకోని ఖర్చులు అధికంగా ఉంటాయి. శనికి సంబంధించిన నివారణ చర్యలు తీసుకోవాలి.

రాహుకేతువులు దశమ చతుర్ద స్థాన సంచారం వలన స్థిరాస్తుల విషయంలోనూ స్థానచలనముకు, ఉద్యోగ బదిలీలకు అవకాశములు. నూతన వృత్తికి, కొత్త బాధ్యతలకు సమయం. ఆర్థికపరమైన ఇబ్బందులు నష్టముకలగ వచ్చు. అనవసర అధిక శ్రమ తత్ఫలితముగా అలసట కలగ వచ్చు. కేతువు చతుర్ధ స్థాన ప్రవేశంవలన గృహ, విద్య మాతృ సంబంధ అంశాలలో అసంతృప్తి వైరాగ్యం, వేళకి ఆహార సక్రమంగా తీసుకోలేక పోవటం, విద్యార్థులకి జ్ఞాపకశక్తి లోపం, ప్రయాణములలో ఆటంకాలు, ఖర్చులు. విద్యార్థులకు విద్యాసంబంధ ఆటంకాలు.

రాహు కేతువులు నవమ తృతీయ స్థానములలో సంచరించేటప్పుడు గంగా

స్నానం దూర ప్రయాణాలు, కొంతవరకు అసంతృప్తులు అధికం. ముఖ్యంగా కేతువు తృతీయంలో ఉన్నప్పుడు మిత్రుల సహకారాన్ని తీసుకోకపోవడం వల్ల, లేక లభించకపోవడం వల్ల అన్ని పనులు స్వయంగా చేసుకోవడం వల్ల చికాకులు అధికం.

దశమ స్థానమైన కుంభ రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. నూతన ఉత్సాహంతో చలాకీగా నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తి వ్యాపారాలు కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. పెద్దల సహకారం అనుకూలిస్తుంది.

లాభ స్థానమైన మీన రాశిలో కుజప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో అనుకూలతలు, వ్యక్తుల సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. వ్యాపార విస్తరణ ఆలోచనలు. నెట్ వర్క్ పెరుగుతుంది. జీవిత భాగస్వామితో అనుకూలంగా ఉంటుంది. మిత్రులు సహకరిస్తారు. పెట్టుబడుల కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుజుడు వ్యయస్థానము మేషరాశిలో వుండుట వలన ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, జీవిత భాగస్వామితో, వ్యాపార భాగస్వాములతో, ఆత్మీయులైన మిత్రులు అభిప్రాయ బేధములకు ఘర్షణలకు దూరంగా ఉండాలి. నిద్రలేమి అలసట ఖర్చులు అధికంగా ఉంటుంది. ప్రశాంతతను పెంపొందించుకోవాలి. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

కుజుడు జన్మస్థానంలో వృషభ రాశిలో వుండుట వలన కుటుంబంలో జీవిత భాగస్వామితో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. శరీరానికి సంబంధించిన బాధలు సూచన,వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి వ్యాపారంలో ఊహించని నష్టాలు, వ్యవహారాల్లోఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి

కుజుడు ద్వితీయ స్థానం మిథున రాశిలో ఉండుటవలన సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు, ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. దంత ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కోపం పెరుగుతుంది. ఆకస్మిక ధన వ్యయము, చేస్తున్న వ్యాపార వ్యవహారాలలో ఆర్థిక నష్టాలకి అవకాశం, అధిక శ్రమతో ఆర్థిక విషయాలలో ఎదుగుదల కొరకు ప్రయత్నం చేస్తారు.

కుజుడు తృతీయ స్థానములో ఉండుటవలన కర్కాటక రాశిలో అందునా నీచరాశి కావడం వల్ల వ్యవహారాలలో స్వార్ధాదులకు తావివ్వకుండా ముందుకు వెళ్లాలి. తోబుట్టువులతో, కొలీగ్స్ తో ఇబ్బందులు. ప్రయాణాలలో ఆపదలను సంభవిస్తాయి. విక్రయాల వలన కొన్ని చికాకులు,పనుల్లో వేగం, అనవసర కోపం ఉంటాయి. ధైర్యం తగ్గుతుంది. ప్రశాంతత లోపం. కమ్యూనికేషన్ ఇబ్బంది. సహకార లోపం.

చతుర్ధ స్థానమైన సింహ రాశిలో ప్రవేశించడం వల్ల భాగస్వామ్యఅంశాలలో, తల్లి ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము. విద్యార్థులు విద్య పరమైన అంశములు శ్రద్ధను పెంచుకోవాలి. గృహ, వ్యవసాయ విషయముల, వాహనముల చికాకులు. సమయానికి ఆహారస్వీకరణ అవసరము. గృహ సౌఖ్యం తక్కువగా ఉంటుంది.

**పరిహారములు:** గురు కేతువుల జపములు, దత్త చరిత్ర పారాయణ, గురువార నియమములు, శ్రీ దుర్గాయ నమః, శ్రీ గణేశాయ నమః, శ్లోకములు పారాయణ. సంకట హర చతుర్థి వ్రతము, గణపతి, దుర్గ, సుబ్రహ్మణ్య ఆలయం సందర్శన.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభముగా ఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.



# మిధునరాశి :

**నామ నక్షత్రములు:** కా,కి,కూ,ఖం,జ్ఞ,ఛ,కే,కో,హ,హి
**జన్మ నక్షత్రములు:**
మృగశిర 3,4 పాదములు,ఆరుద్ర 1,2,3,4 పాదములు, పునర్వసు 1,2,3 పాదములు

| ఆదాయం 08 - వ్యయం 11 | రాజపూజ్యం 01 - అవమానం 07 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సప్తమ, రాజ్యాధిపతి అయిన దేవ గురుడు ఈ రాశి వారికి ఈ సంవత్సరం ప్రారంభం జూన్ 1 వరకు జన్మస్థానంలోనూ, తదుపరి అక్టోబర్ 31 వరకు ద్వితీయ స్థానమైన కర్కాటక రాశిలోనూ, తదుపరి తృతీయ స్థానమైన సింహరాశిలోనూ జనవరి వరకు, తదుపరి సంవత్సరాంతం వరకు ద్వితీయ రాశి అయిన కర్కాటక రాశిలోనూ సంచారము. అష్టమ భాగ్యధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు దశమ స్థానములో సంచరించును. రాహుకేతువులు సంవత్సరం ప్రారంభం నుంచి నవమ తృతీయ స్థానంలో డిసెంబర్ 5 వరకు, తదుపరి సంవత్సరాంతం వరకు ద్వితీయ స్థానములలో సంచారం.

గ్రహగతులను పరిశీలించగా గురు గ్రహము శత్రు క్షేత్రమైన లగ్నంలో ఉండడం వల్ల తాను చేసే ఆలోచనలు తనకు అపకారం చేసే అవకాశం ఉంది. విశేషించి పంచమ స్థానాన్ని పంచమ దృష్టితో శత్రు క్షేత్రాన్ని చూడడం వలన చాలా సందర్భాలలో అలా ఆలోచించకుండా ఉంటే బాగుండేది అనిపించే ఘటనలు కనిపిస్తుంటాయి. ఆత్మీయుల సహకారముతో ఆలోచనలు చేయడం మంచిది. స్వక్షేత్రమైన సప్తమ స్థానాన్ని చూడడం వల్ల సామాజిక అనుబంధాలు మెరుగవుతాయి. ఆ అనుబంధాల వల్ల మీ పలుకుబడి గౌరవం పెరుగుతాయి. వాటిని ఆ గౌరవాలను పరిచయాలను మిత్రుల కోసం ఉపయోగిస్తే అవి కొనసాగుతాయి. సొంతమునకు వాడుకున్నట్లయితే నష్టాన్ని కలుగచేస్తాయి. నవమాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల తండ్రి ఆరోగ్య విషయంలేదా పెద్దల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అధికవ్యయాన్ని చేయడమే మంచిది.

సప్తమ రాజ్యాధిపతి అయిన గురుడు ద్వితీయ స్థానం అయిన కర్కాటక రాశిలో ప్రవేశించడం వల్ల, అది ఉచ్ఛ క్షేత్రం కావడం వల్ల మాటలు గంభీరంగా స్వచ్ఛంగా ఉంటాయి. యదార్ధంగా మాట్లాడటం వల్ల కూడా కొన్నిసార్లు ఇబ్బందులు సంభవించవచ్చు. ఆర్థిక విషయాలు, వాగ్దానాలు చేస్తే నిలబట్టుకునే విషయం ఇబ్బందిగా ఉంటుంది. షష్ఠ స్థానమైన వృశ్చిక రాసిని పంచమ దృష్టితో దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల శత్రు రోగ రుణములు విషయాలలో జాగ్రత్తలు తీసుకొని వలెను. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి పెంచుకోవాలి, రుణములు సమయానికి తీర్చుట, ఇతరులపై విజయం సాధించే అంశంలో చేసే కృషి అధికంగా ఉంటుంది. కృషి శీలత పెరుగుతుంది అష్టమ స్థానమైన మకరాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల అది గురునికి నీచ క్షేత్రం కావడం వల్లఆరోగ్య సంబంధమైన విషయాలలో, ఆకస్మిక ఖర్చుల విషయాలలోనూ, విమర్శలు అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దశమ స్థానమైన మీనాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల అది గురువుకి స్వక్షేత్రం కావడం వల్ల వృత్తికి సంబంధించిన విషయాలలో గౌరవాన్ని పొందుతారు. అభివృద్ధి అనుకూలతలు శ్రమానంతరం ఫలమును పొందుతారు.

సప్తమ రాజ్యాధిపతి అయిన గురుడు తృతీయ స్థానమైన సింహ రాశిలోకి ప్రవేశించటం వల్ల నవంబర్ నుంచి జనవరి వరకు, అది మిత్ర క్షేత్రమే

అయినప్పటికీ జన సహకారం తగ్గుతుంది. సప్తమ స్థానాన్ని దర్శించడం వల్ల స్నేహితుల సహకారం సామాన్యం. నవమాన్ని దర్శించడం వల్ల పుణ్య బలాన్ని పెంపొందించు కోవడానికి కృషి చేస్తారు, తీర్థ యాత్రలు చేస్తారు. లాభాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల రావలసిన ధనం అందుకుంటారు, అది సద్వినియోగ పరచుకొనడానికి **సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయ నమః** అని జపం చేసుకొనుట మేలు.

శని భగవానుడు దశమ స్థానంలోకి ప్రవేశించడం వల్ల వృత్తిపరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు, ముఖ్యంగా పనులలో ఆటంకాలు, ఆలస్యాలు. సమయానికి పనులు తెమలక పోవడం వలన గౌరవం తగ్గే అవకాశం ఉంది. వ్యయ స్థానాన్ని దర్శించడం వలన, అది మిత్ర క్షేత్రమే అయినప్పటికీ ఖర్చులలో మోసాలకి అవకాశాలు అధికం. ఒకచోట పెట్టవలసిన ధనాన్ని మరొకచోట పెట్టవలసి రావడం లాంటివి ఎదుర్కొంటారు. చతుర్థాన్ని దర్శించడం వల్ల, మిత్ర క్షేత్రమే అయినప్పటికీ స్థిరాస్తి సంబంధ మోసాలకి అవకాశం ఉంది. కొనుగోలు అమ్మకాల విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం. సప్తమాన్ని దర్శించడం వల్ల సామాజిక సంబంధాలలో చికాకులు ఎదుర్కొంటారు.

రాహు కేతువులు నవమ తృతీయ స్థానం సంచార సమయంలో విదేశీయానము కొరకు చేయు ప్రయత్నములు కొంతవరకు సత్ఫలితాలను ఇవ్వవచ్చు. చాలా తరచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇతరులతో కమ్యూనికేషన్ విషయాల్లో అపార్థాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. దూర ప్రదేశములలో విద్య ఉద్యోగ అవకాశములు, విదేశీ ప్రయత్నాలు, తలపెట్టిన కార్యక్రమాలు అన్నింటా ఆటంకములను కలిగించ వచ్చు. పనులు పూర్తికానున్న సమయంలో కొత్త ఇబ్బందులు అనవసర ఖర్చుల వలన ఆర్థికపరమైన చిక్కులు, ఇతరులతో సహాయ సహకారాలపై అసలు దృష్టి ఇష్టం ఉండవ్, లౌకిక అంశాలపై శ్రద్ధ ఉండదు. దగ్గర వారితో అభిప్రాయాలూ కలవవు. ఎక్కువ దూరంగా ఉండటానికి ప్రాధాన్యత ప్రభావం వలన నూతన విద్యలు నేర్చు కొనుట.

రాహు కేతువులు అష్టమ ద్వితీయ స్థానం లలో సంచరించేటప్పుడు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం, ముఖ్యంగా ఇతరులు ఆశపెట్టి మోసం చేసే అవకాశాలు అధికం. ద్వితీయంలో కేతువు సంచరించేటప్పుడు కుటుంబ విషయాలలో అపార్థాలు ఘర్షణలు ఒత్తిడితో కూడిన మాటల వల్ల అపార్థాలకు అవకాశం, కనుక ఎక్కువ వినాలి తక్కువగా మాట్లాడాలి. కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో కుంభ రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం, ఆధ్యాత్మిక విషయాల్లో జాగ్రత్తగా అవసరం. అ సంతృప్తి అధికంగా ఉ ంటుంది. అయితే, తండ్రి వ్యక్తులు లేదా గురువులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన మీన రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు కొంత అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తికొరకు ప్రయత్నాలు. కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. ప్రస్తుత వృత్తి వ్యాపారాలు కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

కుజుడు వృషభములో వ్యయ స్థానములో వుండుట వలన ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, తోబుట్టువులు, ఆత్మీయ మిత్రులు తో ఘర్షణలకు దూరంగా ఉండాలి.

కుజుడు జన్మస్థానంలో వుండుట వలన కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. శరీరానికి సంబంధించిన బాధలు సూచన, వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి. వ్యాపారంలో, వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి.

కుజుడు ద్వితీయ స్థానం ఉండుటవలన అది నీచరాశి కావటం దంత ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కోపం పెరుగుతుంది. ఆకస్మిక ధన వ్యయము, సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు, ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. వృతిలో సంతానంతో ఘర్షణాలు.

కుజుడు తృతీయ స్థానములో ఉండుటవలన తోబుట్టువులతో, ప్రయాణాలలో అనుకూలం. క్రయవిక్రయాలు, పనుల్లో వేగం, నిర్ణయ సామర్థ్యం, శక్తి ఉంటాయి. ధైర్యం పెరుగుతుంది. కమ్యూనికేషన్ అనుకూలం.

**పరిహారాలు:** దత్తాత్రేయ దేవాలయ సందర్శన, రుద్రాభిషేకములు, అష్టోత్తరము శతనామావళి పారాయణ మేలు. ఆదిత్య హృదయ పారాయణ, సుబ్రహ్మణ్యస్వామి కవచము. నవగ్రహ జపం. తగిన విధంగా దానధర్మములు మేలు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



## కర్కాటకరాశి :

**నామ నక్షత్రములు:** హి,హూ,హే,హొ,డా,డీ,డూ,డే,డో

**జన్మ నక్షత్రములు:**
పునర్వసు 4 పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

| ఆదాయం 02 - వ్యయం 11 | రాజపూజ్యం 04 - అవమానం 07 |
| --- | --- |

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో షష్ఠ, భాగ్యధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి జూన్ 1 వరకూ వ్యయ స్థానమైన మిధున రాశిలో, అటు పిమ్మట కర్కాటక రాశిలో అక్టోబర్ 31 వరకు, తదుపరి జనవరి 24 వరకు సింహరాశిలో, మరల జన్మరాశి అయిన కర్కాటకంలో సంవత్స రాంతము వరకూ జన్మరాశిలో సంచరించును. ఉగాది నుండీ సప్తమ అష్టమాధిపతి అయిన శని భగవానుడు సంవత్సరాంతము వరకు నవమ స్థానమైన మీనరాశిలో సంచారము చేయను. రాహు కేతువులు సంవత్సర ప్రారంభము నుంచీ అష్టమ ద్వితీయ స్థానాలైనా కుంభ సింహ రాశిలో సంచారము చేయును. డిసెంబర్ 5 నుంచి సంవత్సరాంతం వరకు సప్తమ జన్మరాశులలో రాహు కేతువులు సంచరించును.

గ్రహ గతులను పరిశీలించగా దేవ గురువు బృహస్పతి వ్యయ స్థానములో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల అనవసరం ఖర్చులు అవుతూ ఉండడం, ఖర్చుపెట్టి వైరుధ్యాలు పెంచుకోవడం మొదలైన వాటికి అవకాశం ఉంది. ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించ వలెను. చతుర్థ స్థానాన్ని పంచమ దృష్టితో శత్రు క్షేత్రాన్ని చూడడం వల్ల వాహన గృహ సంబంధ విషయాల్లో అధికవ్యయం, సుఖరాహిత్యం. షష్ఠాన్ని చూడడం వల్ల శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించడానికి మీరు చేసే ప్రయత్నాలు మీలో నైపుణ్యాలను పెంచుతాయి. అష్టమని చూడడం వల్ల ఆరోగ్య విషయంలో అధిక వ్యయములకు ఇబ్బందులకు, అవకాశం ఉంది. గురు సంబంధమైన దోష నివారణ చర్యలు చేపట్టాలి.

గురు గ్రహము ఉచ్ఛ క్షేత్రమైన లగ్నంలో ఉండడం వల్ల తాను చేసే ఆలోచనలు తనకు ఉపకారం చేసే అవకాశం ఉంది. సంఘంలో గుర్తింపు గౌరవం, పేరు ప్రఖ్యాతాలు పెరుగుతాయి. విశేషించి పంచమ స్థానాన్ని పంచమ దృష్టితో మిత్ర క్షేత్రాన్ని చూడడం వలన చాలా సందర్భాలలో మంచి ఆలోచనలు, అవి ఇతరులకు ఉపయోగకరంగా ఉండడం అనిపించే ఘటనలు కనిపిస్తుంటాయి. ఉపాసన బలం పెరుగుతుంది. దైవ బలం తోడ్పడుతుంది. నీచ క్షేత్రమైన సప్తమ స్థానాన్ని చూడడం వల్ల స్వార్థంతో కూడిన సామాజిక అనుబంధాలు. ఆ అనుబంధాల వల్ల మీ పలుకుబడి గౌరవం తగ్గే అవకాశాలు ఉన్నాయి. అందువలన అందువలన ఆ అనుబంధాలను పరిచయాలను మిత్రుల కోసం ఉపయోగిస్తే అవి కొనసాగుతాయి. సొంతమునకు వాడుకున్నట్లయితే నష్టాన్ని కలుగచేస్తాయి. నవమాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల తండ్రి ఆరోగ్య విషయంలేదా పెద్దల ఆరోగ్య విషయంలో మెరుగుపడుతుంది. వారి ఆశీస్సులు అందుతాయి. పుణ్యఫలం పెరుగుతుంది.

షష్ఠ భాగ్యాధిపతి అయిన గురుని సింహరాశి ద్వితీయ స్థానము ప్రవేశము వల్ల, అది మిత్ర క్షేత్రము కనుక మాట విలువ పెరుగుతుంది కుటుంబ వాతావరణం, ధన రాబడి అనుకూలంగా ఉంటుంది. షష్ఠ స్థానాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రము కావడంవల్ల శత్రు రోగ ఋణాలను జయిస్తారు, నైపుణ్యాల్ని పెంపొందించుకుంటూ అపకారం చేయబోయిన వారి మీద, ప్రత్యర్థుల మీద విజయాన్ని సాధిస్తారు. అష్టమాని దర్శించడం వల్ల అది సమక్షత్రమే కావడం వల్ల ఆరోగ్యం సామాన్యం ఆకస్మిక ఖర్చులు అధికంగా ఉంటాయి. దశమాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల వృత్తిపరమైన అభివృద్ధి గుర్తింపు ఆనందాన్ని ఇస్తాయి.

శని భగవానుడు నవమ స్థానంలోకి ప్రవేశించడం వల్ల తండ్రిగారి ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఆధ్యాత్మిక ఆలోచనలలో ఆటంకాలు, అసంతృప్తి అధికం. లాభ స్థానాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రం కావడం వల్ల రావలసిన లాభాలు ముఖ్యంగా పూర్వ ఋణాలు మొదలైనవి ఆలస్యంగా దక్కుతాయి. తృతీయ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కాబట్టి సేవక జన సహకారం అనుకూలం, పనులు నిర్వర్తించుకుంటారు. దగ్గర ప్రయాణాలు చేస్తారు. షష్ఠ స్థానాన్ని దర్శించడం వల్ల శత్రు రోగ ఋణాల విషయాలలో జాగ్రత్తలు అవసరం.

రాహు కేతువులు అష్టమ ద్వితీయ స్థానం సంచారా సమయంలో మాట్లాడే సమయంలో అపార్థం లకు ఎక్కువ అవకాశం ఉన్న దృష్ట్యా తక్కువగా మాట్లాడాలి. ఇతరులకు మేలు చేసే సమయంలో కూడా అపార్థములకు అవకాశమున్న దృష్ట్యా ఎక్కువ జాగ్రత్తగా వ్యవహరించాలి.

రాహువు అష్టమస్థాన ప్రవేశము అధిక అనవసర వ్యయం, ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పలు విధ సమస్యలు ఆర్థిక సమస్యలను, అనవసర ఖర్చులు లోను కాకుండా దుర్గా జపములు చేయిచటం మంచిది. ఆర్థిక అంశాలలో, సంపాదనపై అభివృద్ధి ఆసక్తి తక్కువ. కుటుంబంలో కొత్త వ్యక్తుల జోక్యం, ఖర్చులు ఆరోగ్యపరమైన చిరాకులు. మాటల్లో వైరాగ్యం, తక్కువ మాట్లాడి ఎక్కువ అర్థం చేసుకోటం మంచిది. వీలైనంత మౌనంగా ఉంటారు.

రాహు కేతువులు సప్తమ జన్మ స్థానములలో సంచరించేటప్పుడు స్నేహ సంబంధాలలో చికాకులు, నూతన పరిచయాల వల్ల ఇబ్బందులు, అవి ఆశపెట్టి మోసం చేసే లక్షణాలు. ముఖ్యంగా కేతువు జన్మరాశిలో సంచరించేటప్పుడు వ్యక్తిగత విషయాలలో పెద్ద తక్కువగా ఉంటుంది. మానసిక శారీరక ఆరోగ్య విషయాలలో సమస్యలు.

సంవత్సరం ప్రారంభం నుంచి ఏప్రిల్ 2 వరకు కుజుడు అష్టమ స్థానమైన కుంభరాశి యందు ఉండుట చేత అది మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల కుజుడు

తన అష్టమ స్థానమైన కుంభరాశిలో లో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది వృత్తి రీత్యా, సంతానము రీత్యా. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము స్థిమితం తక్కువ. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఉద్వేగాలని అధిగమించాలి.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో మీన రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం , ఆధ్యాత్మిక విషయాల్లో జాగ్రత్తగా అవసరం. అ సంతృప్తి అధికంగా ఉ ంటుంది. అయితే, తండ్రి వ్యక్తులు లేదా గురువులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, ఉన్నత విద్య, సంతాన అభివృద్ధి విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన మేష రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు క అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తికొరకు ప్రయత్నాలు. కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. ప్రస్తుత వృత్తి వ్యాపారాలు కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. సంతానము అభివృద్ధికరంగా ఉ ంటుంది. ఆలోచనలు ముందుకు సాగుతాయి.

లాభ స్థానమైన వృషభ రాశిలో కుజుప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో అనుకూలతలు, పూర్వపు రుణాలు పొందగలుగుతారు. ఆరోగ్యం బాగుంటుంది. భూ, భవనాలు, అంశాలు ల్లో వ్యక్తుల సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. వ్యాపార విస్తరణ.నెట్ వర్క్ పెరుగుతుంది. సంతాన అభివృద్ధి. వృత్తిలో గౌరవ మైన అవకాశాలు.

కుజుడు మిథునములో వ్యయస్థానములో వుండుట వలన ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి ,స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, తోబుట్టువులు, ఆత్మీయ మిత్రులు తో ఘర్షణలకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత, సంతాన ఆరోగ్య విషయంలో, ప్రత్యర్థుల విషయంలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. నిద్రలేమి ప్రశాంతత తక్కువ.

కుజుడు జన్మస్థానంలో వుండుట వలన కర్కాటకము నీచ రాశి కావడం వల్ల కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. మానసిక ఘర్షణ అధికంగా ఉ ంటుంది. శరీరానికి సంబంధించిన బాధలు సూచన,వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి. వ్యాపారంలో, వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి.

కుజుడు ద్వితీయ స్థానం సింహ రాశి లో ఉండుట వలన కన్ను, దంత ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కోపం పెరుగుతుంది. ఆకస్మిక ధన వ్యయము, సోదరులతో మిత్రులతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు, ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మాటాడాలి. వృత్తి సంతానం తో ఘర్షణాలు. ఆర్థిక విషయాలు, కుటుంబ అంశాలు లో మాటల వల్ల ఉద్వేగాలు.

**పరిహారాలు:** ఇష్టదేవత ఆలయ సందర్శన మంచిది. దుర్గా అష్టోత్తరము పారాయణ మేలు. ఆదిత్య హృదయ పారాయణ, రామాలయం సందర్శన, దుర్వ యుగ్మము చేత గణపతి పూజ, సంకష్టహర చవితి పూజా విధానం మంచిది. నవగ్రహ జపం అనుకూలము.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభముగా ఉండి దోషాలు ఉ న్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



# సింహరాశి :

**నామ నక్షత్రములు:** మా,మీ,మూ,మే,మో,టా,టీ,టూ,టే
**జన్మ నక్షత్రములు:**
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉ.ఫ 1 పాదము

| ఆదాయం 05 - వ్యయం 05 | రాజపూజ్యం 07 - అవమానం 07 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరములో పంచమ, అష్టమాధిపతి దేవ గురుడు ఈ రాశి వారికి ప్రారంభము నుంచిజూన్ ఒకటి వరకూ లాభ స్థానమైన మిధున రాశిలో, తదుపరి అక్టోబర్ 31 వరకూ వ్యయ స్థానమైన కర్కాటక రాశిలో, మరల జనవరి వరకూ సింహారాశిలో, తిరిగి సంవత్సరం వరకు వ్యయ స్థానమైన కర్కాటక రాశిలోసంచారముచేయను.

షష్ఠ, సప్తమాధిపతి శని భగవానుడు ఈ రాశి వారికి ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు సప్తమ స్థానము లో మీనరాశి యందు సంచరించును. ఛాయాగ్రహములు రాహు కేతువులు సంవత్సరము ప్రారంభము నుండే డిసెంబర్ 5 వరకు సప్తమ జన్మస్థానములలో, అటు పిమ్మట సంవత్సరం వరకు షష్ఠ వ్యయ స్థానంలో సంచరించును.

గ్రహ గతులను పరిశీలించగా గురు గ్రహ సంచారం లాభ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల శత్రువులతో పోటీపడి అధికంగా శ్రమించి కొన్ని లాభాలను సంపాదించు కోగలుగుతారు కానీ శ్రమకు తగిన ప్రయోజనములు ఉండడం కష్టం. తృతీయాన్ని పంచము దృష్టితో చూడడం వల్ల శత్రు క్షేత్రం కావడం వల్ల తరచుగా దగ్గర ప్రయాణాలు చేస్తారు, ఇతరుల సహకారాల్లోపిస్తాయి.

పంచమ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల సంతాన వర్గానికి సంబంధించి అనవసర వ్యయములు, కష్ట నష్టాలు సంభవిస్తాయి. సప్తమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల సమాజంలో నూతన పరిచయాలు. వ్యాపార వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం.

దేవ గురువు బృహస్పతి వ్యయ స్థానములో ఉచ్చ క్షేత్రంలో ఉండడం వల్ల అనేక విధములుగా ఖర్చులు అవుతూ ఉండడం, అయినప్పటికీ అవి మంచి ఖర్చులు శుభకార్యాలు నిమిత్తం పుణ్యక్షేత్ర సందర్శన కొరకు చేస్తారు. చతుర్ధ స్థానాన్ని పంచమ దృష్టితో మిత్ర క్షేత్రాన్ని చూడడం వల్ల వాహన గృహ సంబంధ విషయాల్లో ఖర్చులు అధికం. నూతన గృహ నిర్మాణం కొరకు యోచన. షష్ఠాన్ని చూడడం వల్ల అది గురువునకు నీచ స్థానమైన మకరం కావడం వల్ల శత్రువుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించడానికి మీరు చేసే ప్రయత్నాలు మీలో నైపుణ్యాలను పెంచుతాయి. అష్టమ స్థానమును చూడడం వల్ల ఆరోగ్య విషయంలో అధిక వ్యయములకు ఇబ్బందులకు, అవకాశం ఉంది. అయినప్పటికీ అది గురువునికి స్వక్షేత్రం కాబట్టి, ఆరోగ్య, అధిక వ్యయ సమస్యలు నెమ్మదిగా తగ్గుముఖం పడతాయి. గురు సంబంధమైన దోష నివారణ చర్యలు చేపట్టాలి.

పంచమ అష్టమాధిపతి అయిన గురుడు జన్మరాశి లోకి ప్రవేశించటం వల్ల, అది మిత్ర క్షేత్రమే అయినప్పటికీ గురువునికి ఆరోగ్య విషయంలో, వృత్తిపరమైన అంశాలలో తగు జాగ్రత్తలు అవసరం. పంచమాని దర్శించడం వల్ల అది స్వక్షేత్రమే కావడం వల్ల సంతానం అభివృద్ధి కరంగా ఉంటుంది, కొత్త పెట్టుబడుల విషయం తగదు. సప్తమాని దర్శించడం వల్ల అది సమక్షేత్రమే కావడంవల్ల స్నేహ సంబంధాల విషయం సామాన్యంగా ఉంటాయి. కొత్త పరిచయాలలో జాగ్రత్తలు అవసరం. నవమాన్ని దర్శించడం వల్ల కావడంవల్ల దూర ప్రయాణాలు, తీర్థయాత్రలు చేస్తారు. తండ్రి ఆరోగ్యం సామాన్యం.

శని భగవానుడు అష్టమ స్థానమైన మీన రాశిలో ప్రవేశించడం వల్ల, ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం కుటుంబ సౌఖ్యం తక్కువ, మాట్లాడితే అపార్థాలు వచ్చే దృష్ట్యా వీలైనంతవరకు తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినాలి. దశమ స్థానాన్ని

దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే అయినప్పటికీ వృత్తిలో ఆలస్యాలు చికాకులు చేయవలసిన పనులు కూడా ఆలస్యం అవుతాయి. ద్వితీయ స్థానాన్ని దర్శించడం వల్ల ఇచ్చిన వాగ్దానాలని ఆలస్యంగా నిలబెట్టుకుంటారు. పంచమస్థానాన్ని దర్శించడం వల్ల ప్రశాంతతత తక్కువగా ఉంటుంది. ఆలోచనలలో ఆందోళన అధికం. డిప్రెషన్ వంటి మానసిక అనారోగ్యము మొదలైన వాటికి అవకాశం..

రాహు కేతువులు సప్తమ జన్మ స్థానాల్లో సంచారం చేయునప్పుడు ఇతరుల పనుల విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ, తన సొంత విషయాలను లో కొంత వ్యతిరేకత పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సమస్యలను ఎవరో పరిశీలిస్తారు ఎవరో తీరుస్తారు అనే భావనతో లేకుండా అందులో నుంచి బయటికి వచ్చి తన సమస్యలను తాను స్వయంగా తీర్చుకోవడం మంచిది. వ్యక్తిగత శ్రద్ధ ఆసక్తి తగ్గి యోగ ప్రాణాయామ మెడిటేషన్ వంటి వాటిపై ఇష్టం, కొత్త వ్యక్తులతో కలవటం స్నేహసంబంధా లపై ఆసక్తి ఉండవ్, ప్రయాణాలు చేయడానికి కూడా ఇష్టం దైవభక్తి పెరుగుట, నూతన విద్య అభ్యసించుట.

రాహు కేతువులు షష్ట వ్యయ స్థానములలో సంచరించేటప్పుడు శత్రువులపై విజయాన్ని సాధిస్తారు. శత్రు రోగ ఋణములమీద విజయం సంతృప్తిని ఇస్తుంది. అధిక ఖర్చు అయినప్పటికీ అది తృప్తిని ఇస్తుంది ముఖ్యంగా కేతువు వ్యయ స్థానంలో ఉన్నప్పుడు నిద్రలేమి, వృధా, అనవసర ఖర్చులకు అవకాశం. చివరి పైస దాకా ఖర్చు పెట్టే నైజం.

కుజుడు సప్తమ స్థానమైన కుంభ రాశిలో సంచరించేటప్పుడు తల్లితండ్రులతో సఖ్యత పెంపొందించుకోవాలి. వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. గృహ, విద్య వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి.

కుజుడు తన అష్టమ స్థానమైన మీన రాశిలో లో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది. కుటుంబ పెద్దలతో, మరి ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము స్థిమితం తక్కువ. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఉద్వేగాలని అధిగమించాలి.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో మేష రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం, ఆధ్యాత్మిక విషయాల్లో జాగ్రత్తగా అవసరం. అసంతృప్తి అధికంగా ఉంటుంది. అయితే, తల్లి, తండ్రి లేదా గురువులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, ఉన్నత విద్య, సంతాన అభివృద్ధి విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన వృషభ రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు కొంతవరకు అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తి కొరకు, కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. భూ సంబంధ అంశాలలో కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఆలోచనలు అభివృద్ధికరంగా ముందుకు సాగుతాయి.

లాభ స్థానమైన మిధున రాశిలో కుజుప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో అనుకూలతలు, పూర్వపు రుణాలు పొంద గలుగుతారు. ఆరోగ్యం బాగుంటుంది. భూ, భవనాలు, అంశాల్లో సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. వ్యాపార విస్తరణ. నెట్ వర్క్ పెరుగుతుంది. సంతాన అభివృద్ధి. వృత్తిలో గౌరవ మైన అవకాశాలు. కమ్యూనికేషన్ అనుకూలంగా ఉంటుంది. తెలివిగా నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబములోని పెద్దల సహకారం.

కుజుడు కర్కాటక రాశి, నీచలో వ్యయస్థానములో వుండుట వలన ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు మిశ్రమముగా ఫలించి, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు, కుటుంబ పెద్దలతో ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ, తోబుట్టువులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, ప్రత్యర్థుల విషయంలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. నిద్రలేమి ప్రశాంతత తక్కువ. ప్రయాణాలలో, డ్రైవింగ్ లో జాగ్రత్త అవసరం.

కుజుడు జన్మస్థానంలో వుండుట వలన అధిక కోపాన్ని నియంత్రించుకోవాలి. కుటుంబంలో మాట పట్టింపు చిన్నవిషయాల్లో. మానసిక ఘర్షణ అధికంగా ఉ ంటుంది. శరీరానికి సంబంధించిన బాధలు సూచన, వ్యాధులు అనారోగ్యం ప్రమాదాలకు దూరంగా ఉండాలి. వ్యాపారంలో, వ్యవహారాల్లో ఇబ్బందులు. పేరు ప్రతిష్టలకు భంగం. శరీరానికి కష్టం. ముఖ్య పనుల్లో ఆటంకాలు. వాహన స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు అధికంగా ఉంటాయి.

**పరిహారములు:** నరసింహస్వామి దేవాలయ సందర్శన,శనిశ్వర జపములు 3 మాసలకి ఒకమారు, తైలాభిషేకం, శివునికి రుద్రాభిషేకాలు మహా మృత్యుంజయ జపాలు, గురు రాహు కేతువులకి జపములు, పేదలకి వృద్ధులకి, అన్నదానము. దేవాలయ సందర్శన మంచిది

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభముగా ఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



## కన్యారాశి:

**నామ నక్షత్రములు:** టో,పా,పి,పూ,షం,ణా,పే,పో
**జన్మ నక్షత్రములు:**
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదములు

| ఆదాయం 08 - వ్యయం 11 | రాజపూజ్యం 03 - అవమానం 03 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో చతుర్ధ, సప్తమాధిపతి అయిన దేవగురుడు ఈ రాశివారికి ఉగాది నుంచి జూన్ 1 వరకూ దశమ స్థానములో సంచరించును. తదుపరి కర్కాటకరాశి లో లాభాస్థాన సంచారము, అక్టోబర్ 31 వరకూ తదుపరి సింహారాశి లో వ్యయ స్థాన సంచారము, జనవరి వరకూ, మరల సంవత్సరాంతం వరకూ కర్కాటకరాశి లో సంచారము. పంచమ, షష్టాధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికిప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు సప్తమ స్థానము లో సంచరించును. ఇక రాహుకేతువులు ఉగాది నుండీ డిసెంబర్ 5 వరకూ షష్ఠవ్యయ స్థానములలో సంచారము, తదుపరి సంవత్సరాంతము వరకూ పంచమ, లాభ రాసుల్లో సంచారము చేయను.

గ్రహగతులను పరిశీలించగా దశమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉన్న గురువు వృత్తి విషయంలో కొన్ని రకాలైన అననుకూలతలు గౌరవం తగ్గడం వాటికి అవకాశాలు ఉంటాయిశత్రు క్షేత్రమైన ద్వితీయ స్థానాన్ని చూడడం వల్ల ద్వారా అననుకూలమైన సంభాషణలు అపార్ధాలు ఎక్కువగా ఉంటాయి అందుకని తక్కువగా మాట్లాడడం మంచిది. చతుర్ద స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల విద్యా రంగంలో వాహన విషయాలలో మిత్రుల ద్వారా సానుకూలమైన ఫలితాలు సాధించవచ్చు. షష్ట స్థానాన్ని చూడడం ద్వారా మిత్ర క్షేత్రం కాకపోవడం వల్ల శత్రువుల ద్వారా మీరు నష్టపోవడం శత్రువులపై విజయాన్ని సాధించడానికి తీవ్రంగా కృషి చేస్తారు. శత్రువులను జయిస్తారు. కృషి తో నైపుణ్యాలను

పెంచుకుంటారు.

గురు గ్రహ సంచారం లాభ స్థానంలో ఉచ్ఛ క్షేత్రంలో ఉండడం వల్ల శత్రువులతో పోటీపడి అధికంగా శ్రమించి కొన్ని లాభాలను సంపాదించుకోగలుగుతారు కానీ శ్రమకు తగిన ప్రయోజనములు ఉండడం కష్టం. తృతీయాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల మిత్ర క్షేత్రం కావడం వల్ల తరచుగా ఉపయోగకరమైన దగ్గర ప్రయాణాలు చేస్తారు, ఇతరుల సహకారాలు లభిస్తాయి కమ్యూనికేషన్ బాగుంటుంది.

పంచమ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల స్థానం కావడం వల్ల సంతాన వర్గానికి సంబంధించి అనవసర వ్యయములు, కష్ట నష్టాలు సంభవిస్తాయి. సంతానంతో విభేదాలు గానీ, మీ స్వార్ధాన్ని గమనించి వారు దూరంగా జరగడం గానీ సంభవించొచ్చు. సప్తమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం, అది స్వక్షేత్రం కావడం వల్ల సమాజంలో నూతన పరిచయాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యవహారాల్లో సమస్యల్ని సర్దుబాటు చేసుకుంటారు.

చతుర్ధ సప్తమాధిపతి అయిన గురుడు వ్యయ స్థానమైన సింహ రాశిలో ప్రవేశించడం వల్ల ఖర్చులు అధికంగా ఉంటాయి, నూతన గృహ ప్రయత్నాలలో మోసాలకు గురికాకుండా **సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయ నమః** శ్లోకము మేలు. షష్ఠాన్ని దర్శించడం వల్ల శత్రు రోగ రుణముల విషయంలో తగిన జాగ్రత్తలు అవసరము. అష్టమ స్థానాన్ని దర్శించడం వల్ల, అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది మెరుగుపడుతుంది.

శని భగవానుడు సప్తమ స్థానంలో ప్రవేశించడం వల్ల, స్నేహ సంబంధాలులో ఆనందం, వైవాహిక జీవన సౌఖ్యం లోపిస్తాయి. మిత్ర క్షేత్రమైన నవమ స్థానాన్ని దర్శించడం వల్ల తండ్రి గారు అనారోగ్యము నుండి త్వరగా కోలుకుంటారు. లగ్నాన్ని దర్శించడం వల్ల, అది మిత్ర క్షేత్రం కావడం వల్ల పనిలో పనిలో ఎక్కువ శ్రమ పడటం వల్ల నెమ్మదిగా ఆలస్యంగా అయినా గుర్తింపు లభిస్తుంది. చతుర్ధ స్థానాన్ని దర్శించడం వల్ల వాహన గృహ ఆహార విషయాలలో జాగ్రత్తలు అవసరం. స్వయంగా డ్రైవింగ్ చేయకపోవడం మంచిది.

రాహు కేతువులు షష్ట వ్యయ స్థానములలో సంచారము చేయునప్పుడు శత్రువులపై విజయం సాధించ గలుగుతారు ఖర్చులు చేయునప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పోటీలలో విజయం సాధించటం, పుణ్య క్షేత్ర సందర్శన, పుణ్య నదీస్నానాలు. వివిధ పోటీలలో నెగ్గుతారు, కృషిశీలత పెరుగుతుంది ఋణములు తీరుస్తారు, శత్రువులపై పట్టు సాధిస్తారు. రోగ నిరోధక శక్తి పెరిగినా, ఆరోగ్యము మీద ప్రభావము కొంత ఉండేందుకు అవకాశం కనుక ఆహార పానీయాలను తీసుకునే విషయములో శ్రద్ధ వహించ వలసి ఉంది.

రాహు కేతువులు పంచమ లాభ స్థానములలో సంచరించేటప్పుడు మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది, పిల్లల అభివృద్ధిలో లోపాలు, దుర్గ ఆరాధన మంచిది. జపాల ద్వారా దైవభక్తి ద్వారా ముందుకు సాగాలి. ముఖ్యంగా కేతు లాభంలో ఉన్నప్పుడు రావలసిన లాభాలపై శ్రద్ధ తక్కువగా ఉంటుంది మానసిక ప్రశాంతత తగ్గి చికాకులు అధికంగా ఉంటాయి.

కుజుడు షష్ఠస్థానమైన కుంభరాశిలో సంచరించేటప్పుడు ప్రత్యర్ధులం మీద విజయం సాధిస్తారు పరాక్రమం పెరుగుతుంది. కోపం, శక్తి పెరుగుతుంది. ప్రయాణాలలో తోబుట్టువులతో, కొలీగ్స్ తో ఘర్షణలకు దూరంగా ఉండాలి. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. వారసత్వ ఆస్తుల గురించి చర్చలు. ఇమ్యూనిటీ పవర్ ని పెంపొందించుకుంటారు. నిత్య జీవితంలో మార్పు చేసుకుంటారు.

కుజుడు సప్తమ స్థానమైన మీన రాశిలో సంచరించేటప్పుడు తోబుట్టువులతో, మిత్రుల సఖ్యత పెంపొందించుకోవాలి. వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామి

ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలుఅధికం. చుట్టూ ఉన్న వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి.

కుజుడు తన అష్టమ స్థానమైన మేష రాశిలో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది. కుటుంబ పెద్దలతో, ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము స్థిమితం తక్కువ. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఉద్వేగాలని అధిగమించాలి. వారసత్వ విషయంలో కొలిక్కి వస్తాయి. డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో వృషభ రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం, ఆధ్యాత్మిక విషయాల్లో జాగ్రత్తగా అవసరం. అసంతృప్తి అధికంగా ఉంటుంది. అయితే, తల్లి, తండ్రి లేదా గురువులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, ఉన్నత విద్య, తోబుట్టువులు విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన మిధున రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు కొంతవరకు అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తికొరకు, కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. భూ సంబంధ అంశాలలో కొంత వరకు అనుకూలంగా ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఆలోచనలు అభివృద్ధి కరంగా ముందుకు సాగుతాయి. కుటుంబంలో వ్యక్తుల సహకారం, కమ్యూనికేషన్ అనుకూలిస్తాయి.

లాభ స్థానమైన కర్కాటక రాశిలో నీచ స్థానంలో కుజ ప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో కొంతవరకు అనుకూలతలు, పూర్వపు రుణాలు చాలా కొద్దిగా పొందగలుగుతారు. ఆరోగ్య, భూ, అంశాల్లో సహకారం సామాన్యం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. నెట్ వర్క్ అధిక శ్రమతో పెరుగుతుంది. వృత్తిలో శ్రమతో కూడిన బాధ్యతలు. జాగ్రత్తతో కమ్యూనికేషన్ కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. స్వార్థ పరులైన వ్యక్తుల వల్ల మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది

కుజుడు సింహరాశిలో వ్యయస్థానములో వుండుట వలన ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇచ్చిన రుణములు వెనకకి వచ్చుట కష్టము అని గ్రహిస్తారు. దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాల శ్రమ అధికం, స్థిరాస్తులపై పెట్టుబడి ప్రయత్నాలు ఘర్షణను కలిగిస్తాయి. తోబుట్టువులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, ప్రత్యర్థుల విషయంలో తగిన జాగ్రత్తల అవసరం. నిద్రలేమి ప్రశాంతత తక్కువ. ప్రయాణాలలో, డ్రైవింగ్ లో జాగ్రత్త.

**పరిహారములు:** గురు కుజ శని కేతువు కి జపము, గురు చరిత్ర పారాయణ, గురు, శని వార నియమము, సంకట హర చతుర్థి వ్రతము, గణపతి ఆలయంలో సందర్శన.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



## తులారాశి :

**నామ నక్షత్రములు:** రా,రి,రూ,రె,రో,తా,తీ,తూ,తే
**జన్మ నక్షత్రములు:**
చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

| ఆదాయం 05 - వ్యయం 14 | రాజపూజ్యం 06 - అవమానం 03 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలోహా తృతీయహా షష్ఠాధిపతి అయిన దేవ గురుడు ఈ రాశివారికి ఉగాదినుంచి జూన్ 1 దాక నవమ స్థానమైన మిధున రాశిలో, తదుపరి దశమ స్థానమైన కర్కాటక రాశిలో అక్టోబర్ 31 వరకు, అటు పెమ్మట జనవరి వరకు లాభ స్థానమైన సింహ రాశిలో, తిరిగి సంవత్సరం వరకు దశమ స్థానం అయిన కర్కాటక రాశిలో సంచరించును. చతుర్ధ పంచమాధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి ప్రారంభం నుండిహా సంవత్సరాంతము వరకు షష్ఠ స్థానముహా అయిన మీన రాశి లో సంచరించును. ఇకహారాహుకేతువులు సంవత్సర ప్రారంభం నుండి డిసెంబర్ 5 వరకు పంచమ లాభ స్థానాలైన కుంభ సింహరాశిలలో, తదుపరి చతుర్ధ రాజ్య స్థానాలైనా మకర, కర్కాటక రాశిలలో సంచరించును.

గ్రహగతులను పరిశీలించగా గురు నవమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండడం వల్ల తండ్రిగారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లగ్నాన్ని శత్రుదృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన మీకే అపకారాన్న ఇచ్చేదిగా ఉంటుంది. దాన్ని సవరించుకోవాలి. తృతీయ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల సజ్జన సహకారం ఉంటుంది కానీ సూత్ర బద్ధంగా మాత్రమే వారు చేయడం వల్ల వాళ్లు ఉపకారం చేయలేదు అనే అసంతృప్తి మీలో పెరుగుతుంది పంచమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల సంతాన వర్గంలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు అధికం చేస్తారు. ముఖ్యవిషయాల్లో అసంతృప్తి ఉంటుంది. తండ్రి పెద్దలు మొదలగువారు సహకారం ఆశించిన స్థాయిలో లభించ లేదని అసంతృప్తి. దాన్ని అధిగమించే విధంగా పుణ్యబలాన్ని పెంచుకోవాలి.

దశమ స్థానంలో ఉచ్చ క్షేత్రంలో ఉన్న గురువు వృత్తి విషయంలో కొన్ని రకాలైన అనుకూలతలు గౌరవం పెరగడం వాటికి అవకాశాలు ఉంటాయి. మిత్ర క్షేత్రమైన ద్వితీయ స్థానాన్ని చూడడం వల్ల ద్వారా అనుకూలమైన సంభాషణలు అపార్ధాలు తొలగిపోవడం ఉంటాయి. కళాత్మకంగా గౌరవంగా మాట్లాడి అందర్నీ ఆకట్టుకుంటారు.

చతుర్ధ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల అది నీచ స్థానం కావడం వల్ల విద్య వాహన గృహ అంశాలలో స్వార్ధంగా ఆలోచించటం వల్ల కుటుంబ సభ్యులతో గౌరవం తగ్గే అవకాశం ఉంది. షష్ఠ స్థానాన్ని చూడడం ద్వారా అది స్వక్షేత్రం కావడం వల్ల శత్రువుల ద్వారా మీరు కృషి శీలత పెంచుకొని శత్రువులపై విజయాన్ని సాధించడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తారు. శత్రువులను జయిస్తారు. కృషితో నైపుణ్యాలను పెంచుకుంటారు. శత్రు రోగ రుణాలను అధిగమిస్తారు.

తృతీయ షష్ఠాధిపతి అయిన గురుడు లాభంలో సింహ రాశిలో ప్రవేశించడం వల్ల, అది అతనికి మిత్ర క్షేత్రమే కావడం వల్ల రావలసిన ధనం అందుతుంది జన సహకారం బాగుంటుంది. ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. తృతీయాన్ని దర్శించడం వల్ల ప్రయాణాలు చేస్తారు. సజ్జన సహకారం అనుకూలిస్తుంది. పంచమాని దర్శించడం వల్ల ఆలోచనలు వికసిస్తాయి. సంతానము అభివృద్ధికరంగా ఉంటుంది. సప్తమాని దర్శించడం వల్ల అది

మిత్ర క్షేత్రం కావడం వల్ల స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి. జీవిత భాగస్వామితో అనుకూలతలు పెరుగుతాయి

శని భగవానుడు షష్ఠస్థానమైన మీన రాశిలో ప్రవేశించడం వల్ల శత్రు రోగ రుణముల విషయాలలో చికాకులు తగ్గుతాయి. అష్టమ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల రావలసినవి వచ్చే లాభాలు అయిన, ధనము అయిన ఆలస్యంగా అయినా వస్తాయి. ద్వాదశ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కనుక పాత బాకీలు తీర్చడం ద్వారా పూర్వపు రుణములు పూర్తి చేస్తారు. తృతీయన్ని దర్శించడం వల్ల సేవకజనసహకారం తక్కువగా ఉ ంటుంది. ప్రయాణాలలో చికాకులు.

రాహు కేతువులు పంచమ లాభ స్థాన సంచార సమయములో సంతాన వర్గ విషయాల్లో శ్రద్ధ ఎక్కువ తీసుకోవాలి. దుర్వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్తపడాలి. ఆర్థిక విషయాలలో ప్రయోజనాలు సిద్ధిస్తాయి కానీ వాటిని ప్రధానముగా భావించటం వల్ల నష్టపోయే ప్రమాదముంది.

రాహు కేతువులు చతుర్ధ దశమ స్థానంలో సంచరించేటప్పుడు ప్రయాణాలు అధికంగా ఉంటాయి ఆశ ఎక్కువ. స్థిరత్వం తక్కువ. గృహ వాహనాలు కొనేటప్పుడు మోసాలకు అవకాశాలు అధికం. ముఖ్యంగా కేతువు రాజ్య స్థానంలో ఉన్నప్పుడు వృత్తిలో చికాకులు అలసట, అపార్థాలు అధికం. స్థానచలనము లకు అవకాశం.

కుజుడు పంచమ స్థానమైన కుంభరాశిలో సంచరించేటప్పుడు కుటుంబ వ్యక్తులతో, సంతాన వర్గంతో, వ్యాపార భాగస్వామ్య వ్యవహారాలలోనూ, జీవిత భాగస్వామితో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను అధిగమిస్తూ డిప్రెషన్ను జయించాలి.

ఆర్థిక విషయాలు సామాన్యం. మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి.

కుజుడు షష్ఠస్థానమైన మీన రాశిలో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం పెరుగుతుంది. శక్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి. ఇమ్యూనిటీ పవర్ ని పెంపొందించుకుంటారు. నిత్య జీవితంలో మార్పు చేసుకుంటారు. పూర్వపు రుణాలను తీరుస్తారు. ఆరోగ్యం అనుకూలం.

కుజుడు సప్తమ స్థానమైన మేష రాశిలో సంచరించేటప్పుడు వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, స్నేహ, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. చుట్టూ వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి. భాగస్వామి వృత్తి రీత్యా ఎడబాటు. మాటల్లో పరుష పదాలను నియంత్రించుకోవాలి.

కుజుడు తన అష్టమ స్థానమైన వృషభ రాశిలో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది. కుటుంబ వ్యక్తుల ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము స్థిమితం తక్కువ. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఉ ద్వేగాలని అధిగమించాలి. వారసత్వ విషయంలో కొలిక్కి వస్తాయి. డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో మిధున రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం, కమ్యూనికేషన్, ఆధ్యాత్మిక విషయాల్లో జాగ్రత్తగా అవసరం.

అసంతృప్తి అధికంగా ఉంటుంది. అయితే, పెద్దలతో, కుటుంబ సభ్యులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, ఉన్నత విద్య, విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. తక్కువ మాట్లాడాలి, గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన కర్కాటక రాశిలో కుజుడు ప్రవేశించడం వల్ల అది నీచ స్థానం కావడం వలన వృత్తిపరమైన విషయాలు ఇబ్బందికరంగా ఉంటాయి. వృత్తిలో స్వార్ధపరులైన వ్యక్తుల వలన మీ గౌరవం తగ్గే అవకాశం, కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. భూసంబంధ అంశాలలో మోసాలకి అవకాశం. ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఆశాభంగాలు అధికం, అతి జాగ్రత్తతో గౌరవాన్ని నిలబెట్టుకోవాలి.

లాభ స్థానమైన సింహ రాశిలో కుజప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో అనుకూలతలు, పూర్వపు రుణాలు పొందగలుగుతారు. ఆరోగ్య,భూ, అంశాల్లో ఉన్నత స్థాయి, బ్యాంకింగ్, రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తుల యొక్క సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. నెట్ వర్క్ పెరుగుతుంది. వృత్తిలో శ్రమతో కూడిన బాధ్యతలు. కమ్యూనికేషన్ చక్కగా ఉంటుంది.

**పరిహారములు:** దుర్గాదేవికి చండీ హోమము మంచిది. **శ్రీ దత్త శరణం మమ** పారాయణ,శనికి రాహు కేతువులకు జపములు. కుజ గ్రహమునకు దానములు. సుబ్రహ్మణ్యస్వామి కి పాలాభిషేకము. **శ్రీ గణేశాయన** మహామంత్రం రోజు గంట ,దుర్గాదేవి స్తోత్ర పారాయణ. **గణేశా నమస్తుభ్యం ఆరోగ్యం దేహిమే సదా** శ్లోకం ప్రతినిత్యం మంచి ఫలితాలు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



# వృశ్చికరాశి:

**నామ నక్షత్రములు:** తో,నా,నీ,నూ,నె,నో,యా,యీ,యు
**జన్మ నక్షత్రములు:**
విశాఖ 4వ పాదము,అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

| ఆదాయం 11- వ్యయం 05 | రాజపూజ్యం 02 - అవమానం 06 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ద్వితీయ పంచమాధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికి ఉగాదినుంచి జూన్ 1 వరకూ మిధున రాశిలో అష్టమ స్థాన సంచారము, తదుపరి అక్టోబర్ 31 వరకు కర్కాటక రాశిలో నవమస్థాన సంచారము, తిరిగి జనవరి వరకు సింహరాశిలో దశమ స్థాన సంచారం, మరల సంవత్సరాంతం వరకు నవమ స్థాన సంచారము చేయును. తృతీయ చతుర్ధధిపతి శని భగవానుడు ఈ రాశివారికి ప్రారంభము నుండి సంవత్సరాంతము వరకు పంచమ శనిగా మీన రాశిలో సంచారము. రాహు కేతువులు సంవత్సరం ప్రారంభం నుంచి డిసెంబర్ 5 వరకు చతుర్ధ, దశమ స్థానాల్లో సంచారం.సంవత్సరం వరకు తృతీయ నవమ స్థానాల్లో సంచరించును.

గ్రహగతులను పరిశీలించగా గురు శత్రు క్షేత్రమైన అష్టమ స్థానంలో ఉండడం వల్ల ఇతరుల సహకారం తీసుకోవడం వల్ల గాని, శత్రువులపై విజృంభించడం వల్ల గాని మీరు నష్టపోయే అవకాశం ఉన్న దృష్ట్యా ఇతర సహకారాన్ని అపేక్షించ పోవడం, శత్రువులను మిత్రుల సహకారంతో జయించే ప్రయత్నం చేయడం మంచిది. వ్యయ స్థానాన్ని శత్రు దృష్టితో దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. మిత్ర క్షేత్రమైన ద్వితీయాన్ని దర్శించడం వల్ల కొంతవరకు చర్చల ద్వారా నష్టాన్ని తగ్గించుకోగలుగుతారు. చతుర్ధ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల గృహ వాహనాలు మొదలగు విషయాల్లో కొనుగోలు చేయనప్పుడు మోసపోవడానికి అవకాశం ఎక్కువగా ఉన్నది. ఆ వాస్తవాన్ని గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

గురు నవమ స్థానంలో కర్కాటక రాశిలో ఉచ్చ క్షేత్రంలో ఉండడం వల్ల తండ్రిగారి ఆరోగ్య విషయంలో అనుకూలతలు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు జయం. లగ్నాన్ని మిత్ర దృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన గౌరవప్రదంగా ఉంటుంది. శ్రమ కి తగ్గిన గుర్తింపు. తృతీయ స్థానాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల అది నీచరాశి కావడం వల్ల సజ్జన సహకారం తగ్గుతుంది. మీ స్వార్థాన్ని గుర్తించి సహకరించే వారు దూరంగా జరుగుతారు. అందువలన సూత్రబద్ధంగా మాత్రమే వారు చేయడం వల్ల వాళ్లు ఉపకారం చేయలేదు అనే అసంతృప్తి మీలో పెరుగుతుంది. పంచమ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం అది స్వక్షేత్రం కావడం వల్ల వల్ల సంతాన వర్గంలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు అధికం చేస్తారు. ముఖ్యవిషయాల్లో సంతృప్తి ఉంటుంది. తండ్రి పెద్దలు మొదలగువారు సలహా సహకారం ఆశీస్సులు అందుతాయి.

ద్వితీయ పంచమాధిపతి అయిన గురుడు రాజ్యస్థానమైన సింహ రాశిలో ప్రవేశించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల వృత్తిలో శ్రమకి తగిన గుర్తింపు గౌరవం లభిస్తాయి. ద్వితీయాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రమే కావడం వల్ల కుటుంబం ధనం మాట విలువ అనుకూలంగా ఉంటాయి. చతుర్థాన్ని దర్శించడం వల్ల అది సమక్షేత్రం కావడం వల్ల నూతన గృహ ప్రయత్నాలు కష్టం మీద నెరవేరుతాయి. షష్ఠ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల శత్రువులపై విజయాన్ని సాధిస్తారు ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది నైపుణ్యాల్ని పెంపొందించుకుంటారు.

శని భగవానుడు మీనరాశిలో పంచమ స్థానంలో ప్రవేశించడం వల్ల సంతాన వర్గంతో, లేదా సంతాన వర్గానికి సంబంధించి పనులలో ఆలస్యములు ఇబ్బందులు విఘ్నములు ఎదుర్కొంటారు. సప్తమ స్థానాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక స్నేహ సంబంధాలు సామాజిక విషయాలు సానుకూలంగా ఉంటాయి. లాభ స్థానాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక రావలసినవి ఆలస్యంగా అయినా వస్తాయి.

ద్వితీయ స్థానాన్ని దర్శించడం వల్ల మాట్లాడితే ఇబ్బందులు అపార్థాలకు అవకాశం. తక్కువ మాట్లాడడం మంచిది.

రాహు కేతువులు చతుర్థ దశమ స్థాన సంచార సమయములో వృత్తి వ్యవహారములలో అపార్థము లకు అవకాశం ఉంది. చేసే ప్రయత్నములు కొంత వ్యర్థం అయ్యే అవకాశాలు, పనులలో ఆలస్యములు, మీ అధికారుల నుంచి మాట రాకుండా జాగ్రత్తలు తీసుకొనుట మంచిది. తల్లిగారి ఆరోగ్యం లో ఇబ్బందులు. ఆకస్మిక సమస్యలను ఇబ్బందులను కలిగించును. తల్లి భూమి వాహనము సంబంధించిన సమస్యలు ఎదురౌతాయి అధికారులతో పేచీలు. ఉన్న వృత్తినుండి తప్పుకునే ఆలోచనల, ఉపాధి అవకాశాలు తగ్గడం లేక కోల్పోవుట, ఆహారము వసతి విషయములలో అసౌకర్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు ఆర్థిక పరమైన సమస్యలు.

రాహు కేతువులు తృతీయ నవమ స్థానంలలో సంచరించేటప్పుడు జన సహకారం తక్కువగా ఉంటుంది ఆశించిన మేర ఉండకపోవడం వల్ల, ఉన్నప్పటికీ మనసుకి అసంతృప్తి. ముఖ్యంగా నవమ స్థానంలో కేతువు సంచరించేటప్పుడు గంగా స్నానం, మానసిక తృప్తి తక్కువ. తండ్రి ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ అవసరం.

సంవత్సరాది కుజుడు కుజుడు చతుర్థ స్థానమైన కుంభరాశిలో సంచరించేటప్పుడు కుటుంబ వాతావరణంలో ఘర్షణాత్మకంగా ఉంటుంది, గృహ వాహన సౌఖ్యం తక్కువ. డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు విద్యపై శ్రద్ధను పెంచుకోవాలి విద్యార్థులు విద్యపై శ్రద్ధను పెంచుకోవాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ అవసరం. తల్లి ఆరోగ్య విషయములో శ్రద్ధతో ముందుకు వెళ్లాలి. వృత్తిపరమైన చికాకుల అధికంగా ఉంటాయి.

కుజుడు పంచమ స్థానమైన మీన రాశిలో సంచరించేటప్పుడు, సంతాన వర్గంతో,

వ్యాపార భాగస్వామ్య వ్యవహారాలలోనూ, జీవిత భాగస్వామితో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను నియంత్రించాలి. ఆర్థిక విషయాలు సామాన్యం. మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రేమ వ్యవహారాలలో మాట పట్టింపులు ఆటంకాలు.

కుజుడు షష్ఠస్థానమైన మేష రాశిలో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం పెరుగుతుంది. శక్తి పెరుగుతుంది. బంధువులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి. ఇమ్యూనిటీ పవర్ ని పెంపొందించుకుంటారు. నిత్య జీవితంలో మార్పు చేసుకుంటారు. పూర్వపు రుణాలను తీరుస్తారు. ఆరోగ్యం అనుకూలం.

కుజుడు సప్తమ స్థానమైన వృషభ రాశిలో సంచరించేటప్పుడు వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, స్నేహ, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. చుట్టూ వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి. మాటల్లో పరుష పదాలను నియంత్రించుకోవాలి. ప్రతి వారితోను ఆచితూచి వ్యవహరించాలి. ప్రయాణాల్లో జాగ్రత్త.

కుజుడు తన అష్టమ స్థానమైన మిథున రాశిలో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికంగా ఉంటుంది. శత్రువులు పెరుగుతారు. కుటుంబ వ్యక్తుల ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము తక్కువ. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఉద్వేగాలని అధిగమించాలి. వారసత్వ విషయంలో కొలిక్కి వస్తాయి. డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో కర్కాటక రాశిలో నీచ సంచార సమయంలో దూర ప్రయాణం, కమ్యూనికేషన్, ఆధ్యాత్మిక విషయాల్లో తగిన జాగ్రత్తగా అవసరం. అసంతృప్తి అధికంగా ఉంటుంది. అయితే, పెద్దలతో, కుటుంబ సభ్యులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, ఉన్నత విద్య, విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. తక్కువ మాట్లాడాలి, గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

దశమ స్థానమైన సింహ రాశిలో లాభ స్థానమైన సింహ రాశిలో కుజ ప్రవేశ వలన వ్యాపార సంబంధమైన లాభాల విషయంలో అనుకూలతలు, పూర్వపు రుణాలు పొందగలుగుతారు. ఆరోగ్య, భూ, అంశాల్లో ఉన్నత స్థాయి, బ్యాంకింగ్, రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తుల యొక్క సహకారం. దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలు. నెట్ వర్క్ పెరుగుతుంది. వృత్తిలో శ్రమతో కూడిన బాధ్యతలు. కమ్యూనికేషన్ చక్కగా ఉంటుంది. జుడు ప్రవేశించడం వల్ల వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీపై అధికారుల వలన మీ గౌరవం పెరుగుతుంది, కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. భూసంబంధ అంశాలలో, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత అనుకూలం. ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు. అభివృద్ధి ఆనందాన్నిస్తుంది.

**పరిహారములు:** దత్తాత్రేయ మందిరములు దర్శన, గురువునికి అష్టోత్తర శతనామావళి, గురువారం నియమాలు, శ్రీ దత్త చరిత్ర పారాయణ, శని తైలాభిషేకాలు జపములు, వృద్ధులకి సేవ, ఆసుపత్రులలో మందులు పండ్లు పంచి పెట్టుట, అనాధలకి అన్న దానములు మంచి ఫలితాన్ని ఇస్తాయి.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు

✦ ✦ ✦

## ధనూరాశి :

**నామ నక్షత్రములు:** యే,యో,భా,భీ,భూ,ధ,ఫ,డా,భే
**జన్మ నక్షత్రములు:**
మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1 పాదములు

| ఆదాయం 14 - వ్యయం 11 | రాజపూజ్యం 05 - అవమానం 06 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవనామ సంవత్సరంలో లగ్న చతుర్ధధిపతి అయిన దేవగురుడు ఈ రాశి వారికిఉగాది నుంచి జూన్ 1 వరకు సప్తమ స్థానం మిధున రాశిలో, అటు పిమ్మట అష్టమ స్థానం కర్కాటక రాశిలో అక్టోబర్ 31, పిమ్మటి జనవరి వరకు సింహరాశిలో తదుపరి సంవత్సరాంతం వరకు అష్టమ స్థానము కర్కాటక రాశిలో సంచారము. ఇక ద్వితీయ తృతీయధిపతి అయిన శనిభగవానుడు ఉగాది నుండీ సంవత్సరాంతం వరకు చతుర్ధ స్థానములో సంచరించును. రాహు కేతువులు సంవత్సరం డిసెంబర్ 5 తృతీయ నవమ స్థానములలోనూ, తదుపరి సంవత్సరం వరకు ద్వితీయ అష్టమ స్థానంలో సంచారముచేయును.

గ్రహ గతులను పరిశీలించగా గురు గ్రహము సప్తమ స్థానంలో శత్రు క్షేత్రంలో ఉండటం వల్ల సామాజిక సంబంధ విషయాల్లో ఎక్కువ శ్రమకు గురవుతారు, కష్టనష్టాలను ఎదుర్కొంటారు.శత్రు క్షేత్రమైన లాభ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల లాభము కోసం మీరు చేసే ప్రయత్నాలు మీకు నష్టాన్ని కలిగించే అవకాశం తో పాటు గౌరవాన్ని తగ్గిస్తాయి. లగ్నాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల మీ ప్రవర్తన న్యాయబద్ధమైనప్పటికీ కూడా ఇతరులు తమ స్వార్థంతో మీకు సహకరించకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. మిత్ర క్షేత్రం కానీ తృతీయ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల ఇతరుల సహకారాన్ని ఆపేక్షించినప్పటికీ , వారు సూత్ర బద్ధంగానే సహకారం అందించటం వల్ల కొంత అసంతృప్తికి లోనవుతారు. దానివలనవ్యక్తులని దూరం చేసుకుని అవకాశం ఉంటుంది.

గురు ఉచ్చ క్షేత్రమైన అష్టమ స్థానంలో కర్కాటక రాశిలో ఉండడం వల్ల ఇతరుల సహకారం తీసుకోవడం వల్ల గాని, శత్రువులపై విజయాన్ని సాధించడం వల్ల గాని మీరు లాభపడే అవకాశం ఉన్న దృష్ట్యా ఇతర సహకారాన్ని తీసుకోవడం, శత్రువులను మిత్రుల సహకారంతో జయించే ప్రయత్నం చేయడం మంచిది. వ్యయ స్థానాన్ని మిత్ర దృష్టితో దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. అయినప్పటికీ ఉపయోగకరంగా ఉంటాయి. నీచ క్షేత్రమైన ద్వితీయాన్ని దర్శించడం వల్ల చర్చల ద్వారా స్వార్థపూరితమైన ఆలోచనలను పసిగట్టి వ్యక్తులు దూరమయ్యే అవకాశం ఉంటుంది. ఆ విషయంలో ప్రవర్తనను సరిచూసుకొని ఆ నష్టాన్ని తగ్గించుకోగలరు. చతుర్ధ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల గృహ వాహనాలు మొదలగు విషయాల్లో కొనుగోలు చేయనప్పుడు మోసపోవడానికి అవకాశం ఎక్కువగా ఉన్న. మోసస్థాయి కొంత తక్కువగా ఉంటుంది. ఆ వాస్తవాన్ని గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ఉంది.

లగ్న చతుర్ధాధిపతి అయిన గురుడు నవమస్థా నమైన సింహరాశిలో ప్రవేశించటం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల గౌరవం పెరుగుతుంది సహకారం అందుతుంది మంచి ఆలోచనలు చేస్తారు తీర్థయాత్రలు అనుకూలంగా ఉంటాయి తండ్రితో అనుకూలతలు పెరుగుతాయి ఉన్నత విద్య అనుకూలిస్తుంది ఉపాసన బలం పెరుగుతుంది. జన్మాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల శ్రమ గౌరవం పెరుగుతాయి. తృతీయాన్ని దర్శించడం వల్ల అది సమక్షేత్రం కావడం వల్ల జన సహకారం బావుంటుంది,ప్రయాణాలు చేస్తారు తోబుట్టువులతో అనుకూలతలు. పంచమాని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల సంతానం అభివృద్ధి కరంగా ఉంటుంది.

శని భగవానుడు చతుర్థి స్థానంలో ప్రవేశించడం వల్ల అర్ధాష్టమ శని ప్రభావం వల్ల వాహన గృహ సంబంధ చికాకులు ఎదుర్కొంటారు. షష్ట స్థానాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక శత్రువుల వలన, రోగ రుణములు జయించటానికి శ్రమ పడటం వలన ఫలితం దక్కుతుంది. దశమ స్థానాన్ని దర్శించడం వల్ల మిత్ర

క్షేత్రమే కనుక వృత్తి విషయంలో సేవకజన సహకారం అనుకూలం, తద్వారామీరుసాధించిన విజయంగా ప్రఖ్యాతిని పొందుతారు లగ్నాన్ని దర్శించడం వల్ల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం వ్యాయామప్రాణాయామాలు మానకుండా చేయడం మంచిది

రాహు కేతువులు తృతీయ నవమ స్థానములో సంచారము చేయు సమయంలో ప్రయాణములు అధికం, అవి సత్ఫలితాలను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కమ్యూనికేషన్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. మిత్రులు లేద సన్నిహిత వ్యక్తులుతో చేరి వారి సహకారం అధికంగా ఆశించి తర్వాత అసంతృప్తికి లోనవుతారు. ఆశించినంత అందివ్వని వ్యక్తులు దూరం అవుతారు. తెలివి ఉపయోగించి కార్యములు చక్కబెట్టుటకు ప్రయత్నము చేస్తారు. దగ్గర ప్రయాణాల్లో మోసాలకు అవకాశాలు. నూతన స్నేహాల విషయంలో తగుజాగర్తలు మంచిది, వ్యక్తిగత సామర్థ్యం పెరగడం, కేతువు వలన దూరప్రయాణాలకి ఆటంకములు అనాసక్తి, దూర వృత్తుల పై అసంతృప్తి. పెద్దలు గురువుల సందర్శన, ఆశీస్సులు. ఆధ్యాత్మిక అంశాలలో ఆసక్తి ఉన్నా ఆటంకాలు. పుణ్యబలం పెంచుకొనే కృషి చేయాలి, దైవభక్తి పెరుగుతుంది, పెద్దలను గౌరవించి వారికి కావలసిన సదుపాయములను చేస్తారు. పెద్దలు స్వామీజీలు ఆశీస్సులు. విద్యార్థుల విదేశీ అవకాశాలు కి అధికంగా శ్రమించాలి.

రాహు కేతువులు ద్వితీయ అష్టమ స్థానములలో సంచరించేటప్పుడు మాట్లాడేటప్పుడు తగిన జాగ్రత్తలు అవసరం ఆర్థిక విషయాలలో ఆశతో మోసాలకు గురయ్యే ప్రమాదం. కుటుంబ సభ్యులతో అపార్థాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా కేతువష్టంలో సంచరించే అప్పుడు ఆరోగ్య విషయంలో, మానసిక చికాకులు, అనుకోని ఖర్చులు ఇబ్బంది పడతాయి

సంవత్సర ప్రారంభంలో కుజుడు తృతీయ స్థానమైన కుంభరాశిలో ప్రవేశించటం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకుంటారు. సంతాన వర్గం అభివృద్ధి. స్థిరాస్తులు కొనుగోలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. భూఅంశాలు అనుకూలం. దగ్గర ప్రయాణాలు అనుకూలిస్తాయి. విదేశీ వ్యవహారాల కొరకు ఆలోచనలు చేస్తారు. మంచి ఆలోచనలు. స్నేహ సంబంధాలు అనుకూలం. తరచూ ప్రయాణాలు చేస్తారు. విక్రయాల వలన కొన్ని చికాకులు, అయినప్పటికీ లాభాలు. క్రీడాకారులకు ఉత్సాహం విజయం, పనుల్లో వేగం, చురుకు ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదిపత్యం చెలాయిస్తారు.

కుజుడు చతుర్థ స్థానమైన మీన రాశిలో సంచరించేటప్పుడు కుటుంబ వాతావరణంలో, సంతానముతో ఘర్షణాత్మకంగా ఉంటుంది, గృహ వాహన సౌఖ్యం తక్కువ. డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు విద్యపై శ్రద్ధను పెంచుకోవాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ అవసరం. తల్లి ఆరోగ్య విషయములో శ్రద్ధ. వృత్తిపరమైనచికాకుల నేపథ్యం అధికం.

కుజుడు పంచమ స్థానమైన మేష రాశిలో సంచరించేటప్పుడు, సంతాన వర్గంతో, వ్యాపార వ్యవహారాలలోనూ, జీవిత భాగస్వామితో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను నియంత్రించాలి. ఆర్థిక విషయాలు సామాన్యం. బంధుమిత్రులు తో మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రేమ వ్యవహారాలలో మాట పట్టింపులు ఆటంకాలు.

కుజుడు షష్ఠస్థానమైన వృషభ రాశిలో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం పెరుగుతుంది. శక్తి పెరుగుతుంది. అందరితో ఘర్షణలకు దూరంగా ఉండాలి. ఇమ్యూనిటీ పవర్ ని పెంపొందించు కుంటారు. నిత్య జీవితంలో రొటీన్ మార్పు చేసుకుంటారు. భూసంబంధ పూర్వపు రుణాలను తీరుస్తారు. ఆరోగ్యం అనుకూలం.

కుజుడు సప్తమ స్థానమైన మిథున రాశిలో సంచరించేటప్పుడు వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, స్నేహ, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. చుట్టూ వాతావరణంలో శాంతిని

పెంపొందించుకోవాలి. ప్రతి వారితోను ఆచితూచి వ్యవహరించాలి. భాగస్వామితో వాదనలు, వ్యక్తులతో మాటల్లో పరుష పదాలను నియంత్రించాలి.


కుజుడు తన అష్టమ స్థానమైన కర్కాటక రాశిలో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికం, శ్రమ, అలసట, ఒత్తిడి, వ్యక్తిగత, సంతాన ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము తక్కువ. ఉద్వేగాలని అధిగమించాలి. ప్రయాణాలలో, డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. సిరాసులు కొనుగోలు కొరకు చేసే ప్రయత్నాలలో స్వార్థపూరితమైన వ్యక్తుల వల్ల మోసాలకు అవకాశం.

కుజుడు తన తొమ్మిదవ ఇంట్లో సింహ రాశిలో సంచార సమయంలో దూర ప్రయాణం, కమ్యూనికేషన్, ఆధ్యాత్మిక విషయాల్లో తగిన జాగ్రత్తగా అవసరం. అసంతృప్తి అధికంగా ఉంటుంది. అయితే, సంతానము, కుటుంబ సభ్యులతో అభిప్రాయ భేదాలు తలెత్తవచ్చు. ఆర్థిక విషయాలలో, సంతానము యొక్క ఉన్నత విద్య, రుణములు విషయాల్లో తగిన జాగ్రత్తతో ముందుకు వెళ్లాలి. తక్కువ మాట్లాడాలి, గౌరవాన్ని కాపాడుకోవడం వల్ల విషయాలు సజావుగా సాగుతాయి.

**పరిహారము:** అర్థాష్టశని వలన శనివార నియమాలు, తైలాభిషేకం, శివాలయ సందర్శన. గురు, రాహు కేతువుకి జపము, గురు చరిత్ర పారాయణ, గోశాల సందర్శన, సంకట హర చతుర్థి వ్రతము, వృద్ధులకు సేవ, పెద్దలకు సహకరించుట, హనుమంతుని మందిరాలు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



# మకరరాశి :

**నామ నక్షత్రములు:** భో,జా,జి,ఖి,ఖు,ఖే,ఖో,గా,గి

**జన్మ నక్షత్రములు:** ఉత్తరాషాఢ 2,3,4 పాదములు,శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదము

| ఆదాయం 02 - వ్యయం 08 | రాజపూజ్యం 01 - అవమానం 02 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తృతీయ వ్యయధిపతి దేవ గురువు ఈ రాశి వారికి ఉగాది నుంచి జూన్ 1 వరకు షష్ఠ స్థానములో, తదుపరి సప్తమ స్థానమైన కర్కాటక రాశిలో ఉచ్ఛస్థితి అక్టోబర్ 31 వరకు, తదుపరి జనవరి వరకు అష్టమ స్థానమైన సింహరాశిలో, మరల సంవత్సరం వరకు సప్తమ స్థానమైన కర్కాటక రాశిలో సంచారము, లగ్న, ద్వితీయధిపతి అయిన శనిభగవానుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి సంవత్సరాంతము వరకు తృతీయ స్థానము మీన రాశి లో సంచరించును. రాహు కేతువులు సంవత్సరం ప్రారంభము నుండీ డిసెంబర్ 5 వరకు ద్వితీయ అష్టమ స్థానాల్లో సంచారం, తదుపరి సంవత్సరాంతం వరకు జన్మసప్తమ స్థానములలో సంచారము చేయను.

గ్రహగతులను పరిశీలించగా, షష్టంలో శత్రు క్షేత్రంలో గురు గ్రహ ప్రవేశం వల్ల శత్రువులు అపకారం చేయడానికి అవకాశాలు ఎక్కువ వారు అపకారం చేసిన మీ కృషి శీలతతో దాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నాయి. శత్రు క్షేత్రమైన దశమాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల వృత్తి స్థానంలో ఘర్షణలు, కొంతవరకు గౌరవభంగం జరిగే అవకాశాలు ఉన్నాయి. అందువలన ఘర్షణలకు దూరంగా ఉండటం మంచిది వ్యయ స్థానమును సప్తమ దృష్టితో దర్శించడం వలన దానధర్మాలు దోష నివారణ చర్యలు కొరకు చేయు ఖర్చులు సత్ఫలితాలను అందించగలవు. ద్వితీయాన్ని దర్శించడం ద్వారా మీరు మాట్లాడే మాటల్లో జాగ్రత్త అవసరం వాగ్దానాలు, ఆర్థిక అంశాలు మొదలైనవి ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఈ విషయంలో జాగ్రత్త పడవలెను.

గురు గ్రహము సప్తమ స్థానంలో ఉచ్ఛ క్షేత్రంలో ఉండటం వల్ల సామాజిక సంబంధ విషయాల్లో ఎక్కువ శ్రమకు గురవుతారు. మిత్ర క్షేత్రమైన లాభ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల లాభము కోసం మీరు చేసే ప్రయత్నాలు మీకు కొంతవరకు లాభాన్ని కలిగించే అవకాశంతో పాటు గౌరవం కూడా కలుగుతుంది. లగ్నాన్ని సప్తమ దృష్టితో చూడడం వల్ల నీచ స్థానం కావడం వల్ల మీ ప్రవర్తన స్వార్థంగా అనిపించడం వల్ల ఇతరులు మీకు సహకరించకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఆ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మెలగాలి. స్వ క్షేత్రం తృతీయ స్థానాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల ఇతరుల సహకారాన్ని పొందగలుగుతారు ప్రశాంతత, కమ్యూనికేషన్ బాగుంటాయి.

తృతీయ వ్యయధిపతి అయిన గురుడు సింహరాశిలో ప్రవేశించటం వల్ల అది అష్టమ స్థానం కావడం వల్ల ఆరోగ్య విషయంలో ఖర్చులు ఆకస్మికమైన ఖర్చులు ఉంటాయి. వ్యయ స్థానాన్ని దర్శించటం వల్ల అది స్వక్షేత్రమే కావడం వల్ల దానధర్మాల కొరకు ఖర్చులు, పుణ్యక్షేత్ర సందర్శన మొదలైనవి చేస్తారు. ద్వితీయాన్ని సందర్శించడం వల్ల అది సమక్షేత్రం కావడం వల్ల మాట విలువ, ధనరాబడి సామాన్యం. చతుర్థాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రం కావడం వల్ల విద్యా విషయంలో ఖర్చులు. వాహన గృహ విషయాలలో ముఖ్యంగా కొనుగోలు సమయంలో మోసగించబడే అవకాశాలు.

శని తృతీయ స్థానం సంచారం వలన ఏలినాటి శని నుంచి విముక్తి లభించి పనులు ప్రారంభిస్తారు, సేవకజన సహకారంతో పట్టుదలగా మిగిలిపోయిన పనులు పూర్తి చేసుకుంటారు. పంచమ స్థానాన్ని దర్శించడం వల్ల కనుక సంతాన వర్గంతో కావలసిన పనులు నెరవేరుతాయి. నవమ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కనుక తండ్రి ఆరోగ్య సమస్యలను జయించగలుగుతారు. వ్యయస్థానాన్ని దర్శించడం వల్ల అనుకోని ఖర్చులు అధికం, మోసాలకి అవకాశం ఉన్నప్పటికీ వాటిని జయించ గలుగుతారు.

రాహు కేతువులు ద్వితీయ అష్టమ స్థానములో సంచరించునప్పుడు వీలైనంత వరకు ఖర్చులను నియంత్రించుకోవాలి. ఇతరులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడేటప్పుడు అపార్థాలకు అవకాశం ఉన్నందున తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినడానికి ప్రాధాన్యత ఇవ్వాలిఆచార వ్యవహారములను అలవాట్లలో మార్పు శుభ కార్యాలు వాయిదా, కంటి పంటి సమస్యలు వేధిస్తాయి. ఆకస్మిక ప్రయాణములు, ఇదివరకు ఉన్న అనారోగ్యాలు పెరిగే అవకాశం, కనుక ఆరోగ్యము అశ్రద్ధ చేయరాదు.

రాహు కేతువులు జన్మ, సప్తమ స్థానంలో సంచరించేటప్పుడు ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి, ప్రయాణాలు. కేతువు జన్మరాశిలో సంచరించేటప్పుడు స్నేహ సంబంధాల విషయంలో అవతల వ్యక్తులను మీరు పలకరించడానికి మొహమాటం పడటం వల్ల ఆత్మీయులు దూరమవుతారు.

కుజుడు ద్వితీయ స్థానమైన కుంభరాశిలో సంచరించేటప్పుడు నెట్వర్క్ విషయాలలోనూ, స్నేహ సంబంధాల విషయాలలోనూ, ఆర్థిక సంబంధమైన అంశాలు, తల్లి గృహ వాహన విషయాలు, తోబుట్టువులు మొదలైన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. మాటల వల్ల ఘర్షణలకు తావు ఇవ్వరాదు. కోపమును నియంత్రించుకోవాలి. కొత్త ప్రదేశాల్లో ఆహార స్వీకరణ విషయంలో తగిన జాగ్రత్తలతో ఉండాలి. పన్ను, ఎముకలకు సంబంధించిన ఆరోగ్య విషయంలోనూ నిర్లక్ష్యం తగదు. మాటల వల్ల ఇబ్బందులు కలక్కుండా తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినాలి.

కుజుడు తృతీయ స్థానమైన మీన రాశిలో ప్రవేశించటం వల్ల శక్తి పెరుగుతుంది,

ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. భూఅంశాలు అనుకూలం. దగ్గర ప్రయాణాలు అనుకూలిస్తాయి. విదేశీ వ్యవహారాల కొరకు ఆలోచనలు చేస్తారు. మంచి ఆలోచనలు. స్నేహ సంబంధాలు, తల్లి గారి సహకారం ఆర్థికంగా అనుకూలం.

కుజుడు చతుర్ధ స్థానమైన మేష రాశి లో సంచరించేటప్పుడు గృహ వాహన సౌఖ్యం సామాన్యం, డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు విద్యపై శ్రద్ధను పెంచుకోవాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ అవసరం. తల్లి ఆరోగ్య విషయములో శ్రద్ధ. స్థిరాస్తుల కొనుగోలు కొరకు చేసే ప్రయత్నాలు ముందుకు సాగుతాయి.

కుజుడు పంచమ స్థానమైన వృషభ రాశిలో సంచరించేటప్పుడు, సంతాన వర్గంతో, తల్లి, కుటుంబము తో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను నియంత్రించాలి. ఆర్థిక విషయాలు సామాన్యం. బంధుమిత్రులు తో మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రేమ వ్యవహారాలలో మాట పట్టింపులు ఆటంకాలు.

కుజుడు షష్ఠస్థానమైన మిథున రాశిలో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం పెరుగుతుంది. శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుంటారు. రొటీన్ మార్పు చేసుకుంటారు. భూసంబంధ పూర్వపు రుణాలను తీరుస్తారు. ఆరోగ్యం అనుకూలం. తల్లి, కుటుంబంలోని, మరియు ఆత్మీయ వ్యక్తుల యొక్క సహకారం అనుకూలిస్తుంది.

కుజుడు సప్తమ స్థానమైన కర్కాటక రాశిలో నీచలో సంచరించేటప్పుడు వ్యాపార వ్యవహారాల్లోనూ, భాగస్వామి, తల్లి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, స్నేహ, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. చుట్టూ వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి. ప్రతి వారితోను ఆచి తూచి వ్యవహరించాలి. భాగస్వామితో, తల్లితో వాదనలు, ఆత్మీయులైన వ్యక్తులతో మాటల్లో పరుష పదాలను నియంత్రించాలి.

కుజుడు తన అష్టమ స్థానమైన సింహ రాశిలో సంచారం చేసే సమయంలో మానసిక ఘర్షణ అధికం, శ్రమ, అలసట, ఒత్తిడి, వ్యక్తిగత, సంతాన ఆరోగ్య విషయంలో, గృహ వాతావరణంలో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఘర్షణాత్మకమైన మాటల వలన కుటుంబ సభ్యులతో, మరియు ఆర్థిక విషయాలలో స్థిరత్వము తక్కువ. ఉద్వేగాలని అధిగమించాలి. ప్రయాణాలలో, డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు కొనుగోలు కొరకు చేసే ప్రయత్నాలు. అధికారంలో ఉండే వ్యక్తులతో ఘర్షణలకు దూరంగా ఉండాలి.

**పరిహారములు:** దుర్గ గణేశా స్తోత్రములు, రాహు కేతువు గ్రహ పరిహార జపములు, రుద్రాభిషేకములు, పేదలకి అన్నదానములు, సుబ్రమణ్యేశ్వర స్వామికి పాలాభిషేకం. దత్త మందిరాల సందర్శన మేలు చేస్తాయి, గోవులకు అరటిపండు.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦

# కుంభరాశి :

**నామ నక్షత్రములు:** గూ,గే,గో,సా,సి,సు,సే,సో,దా
**జన్మ నక్షత్రములు:**
ధనిష్ఠ 3,4 పాదములు, శతభిష 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

| ఆదాయం 02 - వ్యయం 08 | రాజపూజ్యం 04 - అవమానం 02 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామసంవత్సరంలో ద్వితీయ లాభాధిపతి అయిన దేవ గురువు ఈ రాశివారికి ఉగాది నుంచి జూన్ ఒకటి వరకు పంచమస్థానమైన మిధున రాశిలో, తదుపరి అక్టోబర్ 31 వరకు షష్ట స్థానమైన కర్కాటక రాశిలో, తదుపరి సింహరాశిలో జనవరి వరకు, తిరిగి సంవత్సరాంతము వరకు షష్ట స్థానమైన కర్కాటక రాశిలో సంచరించును. లగ్న వ్యయధిపతి అయిన శని భగవానుడు ఈరాశి వారికి సంవత్సరం ప్రారంభం నుంచి సంవత్సరాంతము వరకు ద్వితీయ స్థానములో సంచరించును. రాహుకేతువులు సంవత్సరము ప్రారంభం నుంచి డిసెంబర్ 5 వరకు లగ్న సప్తమ స్థానములలో, తదుపరి సంవత్సరాంతం వరకు వ్యయ షష్ట స్థానంలలో సంచారము.

గ్రహగతులను పరిశీలించగా పంచమములో శత్రు క్షేత్రంలో గురుగ్రహ ప్రవేశం వల్ల సంతాన వర్గం యొక్క ఆలోచనలు మీ ఆలోచనలతో ఏకీభవించ నందువలన ఘర్షణలు అవకాశం ఉంద. శత్రు క్షేత్రమైన నవమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల తండ్రికి సంబంధించిన ఆరోగ్య విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. లాభ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల న్యాయబద్ధంగా వచ్చిన లాభాలు స్వీకరించడం వల్ల ఆనందంగా ఉండగలుగుతారు లగ్నాన్ని నవమ దృష్టితో చూడడం వల్ల, తండ్రి పెద్దలు మొదలైన వారితో ఆశీస్సులు లభ్యమైనప్పటికీ, సహకారం, ఆర్థిక విషయాలు కొంత అసంతృప్తికి లోనవుతారు.

షష్టంలో ఉచ్ఛ క్షేత్రంలో గురు గ్రహ ప్రవేశం వల్ల శత్రువులు అపకారం చేయడానికి అవకాశాలు ఎక్కువ వారు అపకారం చేసిన మీ కృషి శీలతతో దాన్ని అధిగమించే అవకాశాలు ఉన్నాయి. మిత్ర క్షేత్రమైన దశమాన్ని పంచమ దృష్టితో చూడడం వల్ల వృత్తి స్థానంలో ఘర్షణలు ఉన్నప్పటికీ కూడా మీ శ్రమ బాధ్యత మొదలైన వాటితో, కొంతవరకు గౌరవ, అభివృద్ధిలో అందుకుంటారు. నీచయైన వ్యయ స్థానమును సప్తమ దృష్టితో దర్శించడం వలన స్వార్థంతో మీరు చేసే కార్యక్రమాలు, పెట్టుబడులు, ఖర్చులు కొంతవరకు గౌరవాన్ని తగ్గించే అవకాశం ఉంది. ద్వితీయాన్ని దర్శించడం ద్వారా అది స్వక్షేత్రం కావడం వల్ల చేస్తున్న వాగ్దానాలు, రావలసిన ఆర్థిక అంశాలు మొదలైనవి కొంచెం ఆలస్యం అయినా వాగ్దానాలు నిలబెట్టుకుంటారు.

ద్వితీయ లాభాధిపతి అయిన గురుడు సప్తమ స్థానమైన సింహరాశిలో ప్రవేశించటం వల్ల స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందుతాయి రావలసిన ధనం అందుతుంది వ్యాపార పరంగా అనుకూలతలు చేజిక్కించుకుంటారు. లాభ స్థానాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల రావలసిన లాభాలు, సాంఘిక సంబంధాలు అనుకూలం. జన్మరాశి ని దర్శించడం వల్ల అది సమక్షేత్రం కావడం వల్ల ప్రవర్తన విషయంలో గౌరవం పెంపొందించుకునే అంశంలో స్వార్ధరహితంగా ఉండటం మేలు. తృతీయాన్ని దర్శించడం వల్ల సజ్జన సహకారం తగ్గుతుంది. ప్రయాణాలకు అవకాశం.

శని భగవానుడు ద్వితీయ స్థానమైన మీన రాశిలో ప్రవేశించడం వల్ల, ఏది నాటి శని ప్రభావం కుటుంబ ఆర్థిక, వాగ్దానాల విషయాల్లో, మాటల విషయాల్లో తగిన జాగ్రత్తలు అవసరం. చతుర్థాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక గృహ నిర్మాణానికి, వాహన సంబంధ విషయాలకి మేలు జరుగుతుంది. అభివృద్ధి చెందుతారు. అష్టమ స్థానాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కనుక అనుకోని

ఖర్చులు ఇబ్బంది పెడతాయి కానీ అవి సద్వినియోగ పడతాయి లాభాన్ని దర్శించడం వల్ల రావలసిన లాభాలు ఆలస్యంగా అయినా వస్తాయి.

రాహు కేతువులు జన్మ సప్తమ స్థాన సంచార ప్రభావం వలన తన విషయాలను ఎక్కువ ఆశ కు గురి కావడం వల్ల సమాజంలో గుర్తింపు తగ్గుతుంది. వ్యతిరేకత పెరుగుతుంది. ఇతరుల విషయాలలో అశ్రద్ధ వలన వారికి కొంత దూరం అవుతారు. ఈ విషయం ముఖ్యంగా ఉద్యోగ స్థానంలో ఎక్కువ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది.

రాహు కేతువులు వ్యయ షష్ఠ స్థానములలో సంచారము చేయడం వల్ల అనవసరమైన ఖర్చులు అధికంగా ఉంటాయి దూర ప్రయాణాలు చేస్తారు మోసాలకి అవకాశం. ముఖ్యంగా కేతువు షష్ఠ స్థానంలో ఉన్నప్పుడు శత్రువులు ఇబ్బంది పెట్టిన పట్టించుకోకపోవడం వలన, రుణములు తీర్చడంలో తర్వాత తీర్చొచ్చులే అన్న భావన వలన ఇబ్బందులు ఎదుర్కొంటారు. రోగనిరోధక శక్తి విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం.

కుజుడు జన్మరాశి కుంభంలో ప్రవేశించినప్పుడు కమ్యూనికేషన్ విషయంలోనూ, నిర్ణయాలు, వృత్తి, పై అధికారులు, కొలీగ్స్ మొదలైన విషయాలలో వ్యక్తులతో అభిప్రాయ భేదములకు , వాగ్వాదాలకు దూరంగా ఉండాలి. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలు అవసరం. స్నేహ సంబంధాలలోను కోపతాపాలు నియంత్రించుకోవాలి. ధైర్యం, ప్రశాంతత తగ్గుతుంది. వ్యక్తుల సహకారాన్ని తగ్గించుకుంటారు. గౌరవం విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం.

కుజుడు ద్వితీయ స్థానమైన మీన రాశి లో సంచరించేటప్పుడు ఉద్యోగాలు, స్నేహ సంబంధాల విషయాలలోనూ, ఆర్థిక సంబంధమైన అంశాలు, తోబుట్టువులు, పై అధికారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. మాటల వల్ల ఘర్షణలకు తావు ఇవ్వరాదు. కోపమును నియంత్రించుకోవాలి. కొత్త ప్రదేశాల్లో ఆహార స్వీకరణ విషయంలో తగిన జాగ్రత్తలతో ఉండాలి. దంత సంబంధ ఆరోగ్య విషయంలోనూ నిర్లక్ష్యం తగదు. తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినాలి.

కుజుడు తృతీయ స్థానమైన మేష రాశిలో ప్రవేశించటం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. భూఅంశాలు అనుకూలం. దగ్గర ప్రయాణాలు అనుకూలిస్తాయి. విదేశీ వ్యవహారాల కొరకు ఆలోచనలు చేస్తారు. మంచి ఆలోచనలు. వృత్తిలో పై అధికారులు, కొలీగ్స్, తోబుట్టువులు సహకారం అనుకూలం.

కుజుడు చతుర్ధ స్థానమైన వృషభ రాశి లో సంచరించేటప్పుడు గృహ సౌఖ్యం సామాన్యం, డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు శ్రద్ధ పెంచుకోవాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ అవసరం. ముఖ్యముగా తల్లి ఆరోగ్య విషయములో శ్రద్ధ. స్థిరాస్తుల కొనుగోలు కొరకు చేసే ప్రయత్నాలు ముందుకు సాగుతాయి.

కుజుడు పంచమ స్థానమైన మిథున రాశిలో సంచరించేటప్పుడు, సంతాన వర్గంతో, తోబుట్టువులు మిత్రులతో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను నియంత్రించాలి. ఆర్థిక విషయాలు సామాన్యం, అధికారులతో, మిత్రులు తో వృత్తి చేసే ప్రదేశాలలో మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రేమ వ్యవహారాలలో మాట పట్టింపులు ఆటంకాలు. వ్యక్తుల సహకారం తగ్గుతుంది.

కుజుడు షష్ఠస్థానమైన కర్కాటక రాశిలో నీచ స్థానంలో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద అధిక శ్రమతో విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం, శక్తి కొంతవరకు పెరుగుతుంది. రోగ నిరోధక శక్తిని శ్రమతో పెంపొందించు


కుంటారు. రొటీన్ మార్పు చేసుకుంటారు. భూసంబంధ పూర్వపు రుణాలను కొంతవరకు తీరుస్తారు. తోబుట్టువులు కొలీగ్, వృత్తి పరంగా పై అధికారులు, ఆత్మీయ వ్యక్తుల యొక్క సహకారం కొంతవరకు అనుకూలిస్తుంది. అనవసరవాదన ఘర్షణలకు దూరంగా ఉండాలి.

కుజుడు సప్తమ స్థానమైన సింహ రాశిలో సంచరించేటప్పుడు వ్యాపార వ్యవహారాల్లోనూ, భాగస్వామి, తల్లి ఆరోగ్య విషయంలోనూ తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. స్థిరాస్తులు దూర ప్రయాణాలు, దూర ప్రదేశాల్లో పెట్టుబడులు, సాంఘిక సంబంధాల్లో ఉద్వేగాలు అధికం. చుట్టూ వాతావరణంలో శాంతిని పెంపొందించుకోవాలి. ప్రతివారితోను ఆచితూచి వ్యవహరించాలి. భాగస్వామితో, తోబుట్టువులతో, వృత్తిపరమైన స్నేహితులైన వ్యక్తులతో మాటల్లో పరుష పదాలను నియంత్రించాలి.

**పరిహారములు:** ఏలినాటి శని చివరి దశలు కనుక శనికి 4,5 నాలుగైదు నెలలకు ఒకసారి తైలాభిషేకములు, శనివారం నియమములు, వృద్ధులకి సేవ, అనాధలకి రగ్గులు దానములు. దుర్గా గణపతి దేవాలయ సందర్శన. దూర్వాయుగ్మములతో గణపతి పూజ. దుర్గ శ్లోక పారాయణ. హనుమాన్ చాలీసా పటించటం.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలము అశుభముగా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశఫలములు శుభముగా ఉంటే రాశి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పముగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు.

✦ ✦ ✦



# మీనరాశి :

**నామ నక్షత్రములు:** దీ,దు,ఇం,ఝ,థా,దే,దో,చా,చి

**జన్మ నక్షత్రములు:** పూర్వాభాద్ర 4 పాదము, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి 1,2,3,4 పాదములు

| ఆదాయం 14 - వ్యయం 11 | రాజపూజ్యం 07 - అవమానం 02 |
|---|---|

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామసంవత్సరంలో లగ్న రాజ్యాధిపతి దేవగురుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి జూన్ 1 వరకు చతుర్ధ స్థానమైన మిధున రాశిలో, తదుపరి పంచమ స్థానమైన కర్కాటక రాశిలో, అటు పిమ్మట అక్టోబర్ 31 నుంచి జనవరి వరకు షష్ఠస్థానమైన సింహరాశిలో తిరిగి పంచమ స్థానమైనా కర్కాటక రాశిలో సంవత్సరాంతము వరకు సంచారము. లాభాధిపతి వ్యయాధిపతి అయిన శని భగవానుడు ఈ రాశి వారికి ఉగాది నుంచి సంవత్సరమంతా జన్మ స్థానము మీన రాశిలో సంచారము, రాహుకేతువులు సంవత్సర ప్రారంభము నుండి డిసెంబర్ 5 వరకు వ్యయ షష్ఠ స్థానములలో అనగా కుంభ, సింహరాశిలలో సంచారము. తదుపరి సంవత్సరాంతం వరకు లాభ పంచమ స్థానములలో సంచారము.

గ్రహగతులను పరిశీలించగా శత్రు క్షేత్రమైన చతుర్ధంలో మిధున రాశిలో గురు గ్రహ ప్రవేశము ఉండటం వల్ల వాహన గృహ విద్య విషయములలో ఘర్షణలకు, నష్టములకు అవకాశం ఉంది. శత్రు క్షేత్రమైన అష్టమ స్థానాన్ని పంచమ దృష్టితో దర్శించడం వల్ల అనవసర ఖర్చులు, ఆరోగ్య సమస్యలు అయ్యే అవకాశం ఉంది. దశమ స్థానాన్ని సప్తమ దృష్టితో దర్శించడం వల్ల వృత్తి విషయంలో అధిక శ్రమలు ఎదురైన గౌరవాన్ని పొందుతారు. వ్యయ స్థానాన్ని నవమ దృష్టితో దర్శించడం, దీర్ఘకాలిక పెట్టుబడులు, క్రయవిక్రయాల అంశాలలో ఇతరుల చేత మోసగించబడి నష్టపోయే అవకాశములు ఉన్నాయి. ఆ విషయంలో తగిన జాగ్రత్త తీసుకుంటూ ముందుకు వెళ్లాలి.

మీన రాశి వారికి లగ్న రాజ్యాధిపతి అయిన గురుడు పంచమ స్థానంలో ఉచ్చ అయినా కర్కాటక రాశిలో ప్రవేశం వల్ల వృత్తిపరమైన అభివృద్ధి కొరకు, వ్యక్తిగత కృషితో, శ్రమతో విజయాలు సాధిస్తారు. మీ ఆలోచనలు మీకు సహకరిస్తాయి. ఉన్నత విద్య దూర ప్రయాణాలు ఆలోచనలు ఆశీస్సులు సామాజిక సేవ సంతృప్తినిస్తాయి. అదృష్టం అనుకూలంగా ఉంటుంది, ఆగుతూ వచ్చిన పనులు పూర్తవుతాయి నిర్ణయ సామర్థ్యం బలపడుతుంది. సంతాన అభివృద్ధి, పిల్లలు కోరే జంటల కోరిక కూడా నెరవేరుతుంది.ప్రేమ సంబంధాలు బలపడతాయి. ప్రియమైన వారికి దగ్గరవుతారు, పరిణిత చెందిన వ్యక్తి గా ఆలోచిస్తారు. విద్యార్థులు విద్యలో తేలికగా ప్రయోజనం పొందుతారు. శ్రద్ధతో, ఆసక్తితో, జ్ఞానాన్ని పెంచుకుంటూ వారు తమ చదువుల పై దృష్టి పెడతారు. కొన్ని సందర్భాల్లో ఉద్యోగ సంబంధమైన ఊహించని సమస్యలు కూడా ఎదుర్కోవచ్చు. కొత్త మంచి ఉద్యోగం పొందేందుకు అవకాశాలు ఉన్నాయి. తదుపరి ఉద్యోగంలో మంచి జీతం, ఆశించిన కోరికలు నెరవేరుతాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు పూర్తి చేస్తారు. ఆర్థిక ప్రయోజనము లభ్యం గౌరవాన్ని సాధిస్తారు. ముఖ్యంగా గౌరవాన్ని పెంపొందించుకుంటూ వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు.

లగ్న రాజ్యాధిపతి అయిన గురుడు షష్ఠస్థానమైన సింహరాశిలో ప్రవేశించటం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల శత్రువులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి చేసే ప్రయత్నాలలో మీరు విజయాన్ని సాధిస్తారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించు కుంటారు. దశమాన్ని దర్శించడం వల్ల అది స్వక్షేత్రం కావడం వల్ల వృత్తిలో అభివృద్ధి గౌరవం. వ్య యాన్ని దర్శించడం వల్ల అది సమక్షేత్రం కావడం వల్ల ఖర్చులు పెరుగుతాయి. ద్వితీయాన్ని దర్శించడం వల్ల అది మిత్ర క్షేత్రమే కావడం వల్ల మాట విలువ పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో అనుకూలత ఆర్థిక విషయాలు అనుకూలం.

ఏలినాటి శని ప్రభావం వలన ఖర్చులు, జన్మ రాశిలో శని వలన ప్రారంభించిన పనులలో ఆటంకములు అనారోగ్య సమస్యలు, జన్మస్థానంలో శనీశ్వరుడు ప్రవేశించటం వల్ల ఏలినాటి శని ప్రభావంతో ఆరోగ్య విషయంలో వ్యాయామ ప్రాణాయామాల ద్వారా తగిన శ్రద్ధ తీసుకోవాలి. తృతీయాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక సేవకజన సహకారం, ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి, సప్తమాన్ని దర్శించడం వల్ల మిత్ర క్షేత్రమే కనుక భాగస్వామ్య వ్యవహారాలు, సాంఘిక సంబంధాలు అనుకూలం, బాగుంటాయి. దశమాన్ని దర్శించడం వల్ల వృత్తిపరంగా పనులలో ఆలస్యాలు ఇబ్బందులు కలిగిస్తాయి. శని దోష నివారణకు తగిన చర్యలు తీసుకోవడం మంచిది.

వ్యయ రాహు ప్రభావము వలన ఋణములు చేసే విషయములో, ఆరోగ్య పరమైన, అధిక అనవసర ఖర్చులలో, వ్యసనపరులైన వ్యక్తుల స్నేహములో జాగర్త మంచిది. కేతు ప్రభావము వలన దీర్ఘకాలిక అనారోగ్యముల విషయాల్లో శ్రద్ధ అవసరము. రోగనిరోధక శక్తి పెంచుకోవాలి. పోటీలలో వైరాగ్య ధోరణి. ఆరోగ్యం బాగున్నప్పటికీ, అప్పులు ఇస్తే తిరిగి రావడం కష్టం అనవసర వ్యయములు అధికము. ఆచితూచి ఆచితూచి ఖర్చుపెట్టాలి. వ్యసనములకు దూరంగా ఉండాలి.

రాహు కేతువులు లాభ, పంచమ స్థానములలో సంచరించడం వల్ల రావలసిన ధనం అందుతుంది, సద్వినియోగం అవ్వడం కొరకు **సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయ నమః** మంచిది. దూర ప్రయాణాలు లభిస్తాయి. ముఖ్యంగా కేతు పంచమ స్థానంలో చికాకు అధికంగా ఉంటుంది, సంతాన విషయములో శ్రద్ధ అవసరం. గణపతి ఉపాసన మేలు చేస్తుంది

సంవత్సరం ప్రారంభం నుంచి ఏప్రిల్ 2 వరకు కుజుడు ద్వాదశ స్థానంలో కుంభరాశిలో ఉండుట వల్ల కుజుడు వ్యయ రాశి అయిన కుంభంలో ప్రవేశించినప్పుడు ఆర్థిక విషయాల అనుకూలత తక్కువ. శ్రమ అధికం. ప్రయాణాలలో ఒత్తిడి నిద్రలేమి అలసట. తండ్రి ఆరోగ్య రీత్యా ధనాన్ని ఖర్చు పెట్టే పరిస్థితి. మానసిక ప్రశాంతతను

పెంపొందించుకోవాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకి అవకాశం ఇవ్వరాదు. రావలసిన ధనం సమయానికి అందడంలో జాప్యం. పూర్వపు రుణాలు పొందడంలో శంక, ఆలస్యాలు.

కుజుడు జన్మరాశి మీనములో ప్రవేశించినప్పుడు, ఆర్థిక విషయాలలో ఎదురయ్యే పరిస్థితులు కోపాన్ని పౌరుషాన్ని పెంచుతాయి. ఉన్నత విద్య, దూర ప్రయాణాలు, ఆర్థిక అంశాలు, మొదలైన విషయాలలో కుటుంబ సభ్యులు ముఖ్యంగా, తండ్రి తో వాగ్వాదాలకు దూరంగా ఉండాలి. ప్రయాణాలలో తగిన జాగ్రత్తలు అవసరం. స్నేహ సంబంధాలలోనుకోపతాపాలునియంత్రించుకోవాలి. ధైర్యం, ప్రశాంతత తగ్గుతుంది. గౌరవం విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం.

కుజుడు ద్వితీయ స్థానమైన మేష రాశి లో సంచరించేటప్పుడు కుటుంబ, ఆర్థిక సంబంధమైన అంశాలు, తండ్రి, పై అధికారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. మాటల వల్ల ఘర్షణలకు తావు ఇవ్వరాదు. కోపమును నియంత్రించుకోవాలి. కొత్త ప్రదేశాల్లో ఆహార స్వీకరణ విషయంలో తగిన జాగ్రత్తలతో ఉండాలి. దంత సంబంధ ఆరోగ్య విషయంలోనూ నిర్లక్ష్యం తగదు. తక్కువ మాట్లాడాలి ఎక్కువ వినాలి. అధికముగా ఎలక్ట్రానిక్ పరికరములు ఉపయోగించేటప్పుడు కంటికి విశ్రాంతి అవసరం.

కుజుడు తృతీయ స్థానమైన వృషభ రాశిలో ప్రవేశించటం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకుంటారు. స్థిరాస్తులు కొనుగోలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. భూఅంశాలు అనుకూలం. దగ్గర ప్రయాణాలు అనుకూలిస్తాయి. విదేశీ వ్యవహారాల కొరకు ఆలోచనలు చేస్తారు. మంచి ఆలోచనలు. కుటుంబము, తండ్రి, పెద్దలు కొంతవరకు సహకరిస్తారు. ఆగిన పనులు ముందుకు వెళతాయి.

కుజుడు చతుర్థ స్థానమైన మిథున రాశి లో సంచరించేటప్పుడు గృహ సౌఖ్యం, వాతావరణం లో అనుకూలత తక్కువ, డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు విద్యా అంశాల మీద శ్రద్ధ పెంచుకోవాలి. కుటుంబములో ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ అవసరం. ముఖ్యముగా కుటుంబ పెద్దల ఆరోగ్య విషయములో శ్రద్ధ. స్థిరాస్తుల కొనుగోలు కొరకు చేసే ప్రయత్నాలు ఆటంకాలు.

కుజుడు పంచమ స్థానమైన కర్కాటక రాశి లో నీచ స్థానంలో సంచరించేటప్పుడు, సంతాన వర్గంతో, కుటుంబ సభ్యులు, తండ్రితో అనుకూలత తక్కువ. మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. అధిక ఉద్వేగాలను నియంత్రించాలి. ఆర్థిక విషయాలు ఇబ్బంది. మాటల వల్ల ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రేమ వ్యవహారాలలో మాట పట్టింపులు ఆటంకాలు. వ్యక్తుల సహకారం తగ్గుతుంది. మీ వ్యతిరేక ఆలోచనలే ఇబ్బంది పెట్టే పరిస్థితులను ఎదుర్కోవాలి. ధ్యానము ఉపకరిస్తుంది

కుజుడు షష్ఠస్థానమైన సింహరాశిలో షష్ఠ స్థానములో సంచరించేటప్పుడు ప్రత్యర్థుల మీద అధిక శ్రమతో విజయం సాధిస్తారు. మాటలలో పరాక్రమం, శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుంటారు. రొటీన్ మార్పు చేసుకుంటారు. భూసంబంధ పూర్వపురుణాలను తీరుస్తారు. కుటుంబ సభ్యులు తండ్రి యొక్క సహకారం అనుకూలిస్తుంది. కొత్త వారితో అనవసరవాదన ఘర్షణలకు దూరంగా ఉండాలి క్రీడలో రాణిస్తున్నారు అన్ని విషయాలలో నెగ్గుతారు.

**పరిహారములు:** ఇష్టదేవత శ్లోక పఠన, నల్ల నువ్వులతో శివుని పూజించి ఆవుకి బెల్లం తో తినిపించటం,నువ్వులు ఆహారము, (గర్భిణిగా ఉండే ఆవుకి ఇవ్వరాదు) ఆంజనేయస్వామికి తమలపాకు పూజ, సుందరకాండ పారాయణ. వృద్ధులకు సేవ, సహకారం. శనికి తైలాభిషేకం.

**గమనిక:** గోచార రీత్యా రాశిఫలములు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గాఉంటే రాసి ప్రస్తుత అశుభఫలాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు

## ద్విపుష్కర, త్రిపుష్కర యోగాలు

ధర్మం విధి నిషేధాత్మకం. కొన్ని సమయాల్లో కొన్ని పనులు చేయరాదు. కొన్ని సమయాల్లో కొన్ని పనులు చేస్తే ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి. ఉదాహరణకు ద్విపుష్కర, త్రిపుష్కర యోగాల్లో వస్తులాభాలు, నష్టాలు, డబ్బు ఇవ్వడం, అప్పు తీర్చడం మొదలైనవి పునరావృతం అవుతూ ఉంటాయి. మన చేతిలో లేని నష్టాలు మొదలగువాని విషయం ఎలా ఉన్నా మనం చేసే పనుల్లో డబ్బు ఇవ్వడం, అప్పు తీర్చడం మొదలైనవి పునరావృతమైతే మరల మరల చేయాల్సి వస్తే కష్టం కదా! అందుకని ఆయా సమయాల్లో ఇవ్వవలసినవిగాని ఇష్టపూర్వకంగా ఇచ్చేవి ఇవ్వకుండా జాగ్రత్త పడవచ్చు.

### ద్విపుష్కర యోగం

ఆది, మంగళ, శనివారాలు. విదియ, సప్తమి, ద్వాదశి తిథులు. ధనిష్ఠ, చిత్త, మృగశిర నక్షత్రాలు కలిసినప్పుడు ద్విపుష్కర యోగం. ఈ రోజుల్లో వస్తువు పోయినా, లాభించినా ఆ క్రియలు మరల జరుగుతాయి.

### త్రిపుష్కర యోగం

ఆది, మంగళ, శనివారాలు. విదియ, సప్తమి, ద్వాదశి తిథులు. విశాఖ, ఉత్తర, పూర్వాభాద్ర, పునర్వసు, కృత్తిక, ఉత్తరాషాఢ నక్షత్రాలు కలిస్తే త్రిపుష్కర యోగం. ఈ రోజుల్లో మృతి, వస్తులాభాలు, నష్టాలు, డబ్బు ఇవ్వడం మొదలైనవి మూడుసార్లు పునరావృత్తమౌతాయి. కాబట్టి ఆ రోజుల్లో మరల మరల జరగకూడదనుకనే పనులు చేయకుండా జాగ్రత్త పడాలి.

### ద్విపుష్కర యోగాలు :: 2026-2027

మార్చి 24, 2026, మంగళవారం రా.07:05 నుండి రా.తె.06:17 వరకు
జూన్ 07, 2026, ఆదివారం ఉ.02:40 నుండి ఉ.07:55 వరకు
ఆగస్టు 09, 2026, ఆదివారం ఉ.11:04 నుండి మ.02:43 వరకు
అక్టోబర్ 11, 2026, ఆదివారం రా.09:30 నుండి రా.10:32 వరకు
డిసెంబర్ 5, 2026, శనివారం ఉ.06:32 నుండి ఉ.11:48 వరకు
జనవరి 19, 2027, మంగళవారం ఉ.06:54 నుండి రా.తె.04:41 వరకు
ఫిబ్రవరి 07, 2027, ఆదివారం రా.11:27 నుండి రా.11:48 వరకు
మార్చి 23, 2027, మంగళవారం రా.07:49 నుండి రా.తె.06:17 వరకు
ఏప్రిల్ 03, 2027, శనివారం ఉ.06:10 నుండి మ.02:41 వరకు

### త్రిపుష్కర యోగాలు :: 2026-2027

ఏప్రిల్ 14, 2026, మంగళవారం సా.04:06 నుండి రా.తె.12:12 వరకు
ఏప్రిల్ 19, 2026, ఆదివారం ఉ.07:10 నుండి ఉ.10:49 వరకు
ఏప్రిల్ 28, 2026, మంగళవారం ఉ.05:52 నుండి సా.06:51 వరకు
మే 3, 2026, ఆదివారం మ.12:49 నుండి రా.తె.05:49 వరకు
మే 3, 2026, ఆదివారం రా.తె.05:49 నుండి రా.తె.07:10 వరకు
జూన్ 16, 2026, మంగళవారం సా.04:12 నుండి రా.తె.12:52 వరకు
జూన్ 21, 2026, ఆదివారం ఉ.09:31 నుండి మ.03:20 వరకు
జూలై 11, 2026, శనివారం ఉ.05:49 నుండి ఉ.11:03 వరకు
ఆగస్టు 25, 2026, మంగళవారం ఉ.06:01 నుండి ఉ.06:20 వరకు
ఆగస్టు 29, 2026, శనివారం ఉ.09:56 నుండి రా.తె.03:42 వరకు
సెప్టెంబర్ 12, 2026, శనివారం ఉ.07:46 నుండి మ.12:55 వరకు
అక్టోబర్ 27, 2026, మంగళవారం మ.03:39 నుండి రా.తె.04:06 వరకు
అక్టోబర్ 31, 2026, శనివారం సా.04:57 నుండి రా.తె.05:39 వరకు
డిసెంబర్ 29, 2026, మంగళవారం మ.03:43 నుండి రా.తె.06:46 వరకు
జనవరి 3, 2027, ఆదివారం సా.04:08 నుండి రా.09:37 వరకు

జనవరి 9, 2027, శనివారం ఉ.06:49 నుండి మ.12:15 వరకు
ఫిబ్రవరి 27, 2027, శనివారం ఉ.06:36 నుండి ఉ.11:39 వరకు
ఏప్రిల్ 13, 2027, మంగళవారం మ.12:12 నుండి సా.05:28 వరకు
ఏప్రిల్ 18, 2027, ఆదివారం ఉ.06:05 నుండి ఉ.07:42 వరకు

పై చెప్పబడిన యోగాలలో దానధర్మాలు చేయవచ్చుగాని, లౌకిక కార్యాలలో డబ్బు ఇవ్వకపోవడం మంచిది. ఈ రోజుల్లో అప్పిస్తే తిరిగిరాదు. సరికదా! మనమే మరల మరల ఇస్తూండాల్సి వస్తుంది. అత్యవసరం కానప్పుడు మందులు వాడకండి. వాడితే మళ్ళీ మళ్ళీ వాడాల్సి వస్తుంది. అదేవిధంగా ఈ రోజుల్లో ఆపరేషన్లు చేయించకుండా ఉంటే మంచిది. మళ్ళీ మళ్ళీ చేయాలంటే ఇబ్బంది. మళ్ళీ మళ్ళీ చేయవచ్చు అనే పనులు చేయాలి. మళ్ళీ మళ్ళీ చేయాల్సిరావటం వలన ఇబ్బంది కలిగే పనులు చేయకండి. ఇలాగే అప్పు చేయడానికి సోమవారం మంచిది. త్రిపుష్కర, ద్విపుష్కర యోగాలు లేని మంగళవారం అప్పు తీర్చడానికి మంచిది. మంగళవారం అప్పు కొంతైనా తీరుస్తే అప్పు త్వరగా తీరుతుంది. బుధవారం అప్పు ఇవ్వడానికిగాని, తీసుకోవడంగాని లేదా దేనికైనా డబ్బు ఇవ్వడంగాని మంచిది కాదు. అప్పు ఇస్తే తిరిగి వసూలు కావడానికి ఇబ్బంది కలిగే నక్షత్రాలు ఉత్తర, ఉత్తరాభాద్ర, ఉత్తరాషాఢ, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, విశాఖ, రోహిణి, కృత్తిక, మఖ, ఆర్ద్ర, భరణి, అశ్లేష, మూల, జ్యేష్ఠ, స్వాతి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండడానికి బ్యాంకులవారు ఈ అంశాలను గుర్తించి జాగ్రత్త పడడం మంచిది. ఈ రోజుల్లో శుభకార్యాలు నిర్వర్తించరాదు.

✦ ✦ ✦

## 12 రాసులకి ప్రత్యేక సింపుల్ రెమెడీస్

**1. మేషరాశి:** ఆదిత్య హృదయ పారాయణ ద్వారా ఆరోగ్య, ఆర్థిక, శత్రు విజయ సాధన
**2. వృషభరాశి:** వారి బరువుకి తగ్గ పెసలు తో శివుని పూజించి ఆవుకి పెట్టటం, అలాగే విష్ణు సహస్రణామం వినటం, విష్ణు నారాయణం కృష్ణం మాధవం మధుసూదనం హరి అనే జపం చేయటం మేలు చేస్తుంది
**3. మిథునరాశి:** లక్ష్మి అష్టోత్తరం ప్రతిరోజూ 3 సార్లు, అలాగే శుక్రవారం 108 సార్లు వినటం ద్వారా ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి
**4. కర్కాటకరాశి:** సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రం ప్రతి రోజు చదవటం వలన మంచి ఫలితాలు సిద్ధిస్తాయి
**5. సింహరాశి:** దత్తాత్రేయ స్తోత్రం 3 సార్లు ప్రతిరోజూ, అలాగే ఉదయం 5 నుండి 6 మధ్య శ్రీ దత్త శరణం మమ జపం చేయటం వలన అన్ని విధాలా మేలు జరుగుతుంది
**6. కన్యారాశి:** హనుమాన్ చాలీసా ప్రతిరోజూ 11 సార్లు, మంగళవారం శనివారం 108 సార్లు చదవటం వలన ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి
**7. తులా రాశి:** ప్రతిరోజూ విష్ణు సహస్రణామం వినటం ద్వారా ఎక్కువ మేలు
**8. వృశ్చిక రాశి:** ప్రతినెల అనఘా వ్రతం చేయడం,ప్రతిరోజూ శ్రీ దత్త శరణం మమ ఉదయం 5 నుండి 6 అలాగే సాయం కాలం 6 నుండి 7 వరకూ చేయటం మంచిఫలితం
**9. ధనుస్సురాశి:** ప్రతిరోజూ సుబ్రహ్మణ్య స్తోత్రలు, సుబ్రహ్మణ్య సుబ్రహ్మణ్య రుణహర భవ సుబ్రహ్మణ్య అనే జపం చేయటం వాళ్ళ మేలు
**10. మకరరాశి:** ప్రతిరోజు కనకధారాస్తవం 3 పూటలా చదవటం మేలు
**11. కుంభరాశి:** ప్రతిరోజూ విష్ణు సహస్రణామం వినటం ద్వారా ఎక్కువ మేలు
**12. మీనరాశి:** "గౌరీ వల్లభ కామారేకాల కూట విషాసనమాం ఉద్ధరే పదాంభోజే త్రిపుర అజ్ఞాత కాంటకా "అనే మంత్రాన్ని ఉదయం 5 నుండి 6,మరలసాయంకాలం6 నుండి 7 చదివితే మేలు

# వర్ష విమర్శ

**చైత్రమాసం:** ఈ మాసము నందు ఎండలు అధికం, అదేవిధంగా ఆకస్మిక తేలికైనా వర్షములు, ఏప్రియల్ చివరి వారము నుండి ఉష్ణోగ్రతలు పెరుగగలవు. అయినప్పటికీ ఎండల ఉష్ణ శాతం, చమట అధికంగా ఉంటాయి. మధ్య మధ్యలో చిరుజల్లులు పడేఅవకాశం. దక్షిణప్రాంతముల యందున కొన్నిచోట్ల వడగండ్ల వానలు గోచరిస్తున్నాయి

**వైశాఖమాసం:** ఈ మాసంలో కొన్ని ప్రాంతములలో మోస్తరు వర్షములు. మొదటి వారము దాటిన తర్వాత వర్షములు శాతం చాలా తక్కువ,వడగాలులు అధికముగా నుండుట,చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు. కొన్ని ప్రాంతములలో ఉష్ణోగ్రతతో పాటుగా, వేడి వాతావరణం, మాసాంతాములో ఒక మోస్తరు వర్షములు.

**(అధిక – నిజ) జ్యేష్ఠమాసము:** ఈ మాసమునందు అధిక వేడిమి, గాలులు,పొడి వాతావరణము వీటివలనదేశమంతటా అనేకచోట్ల ఉష్ణోగ్రతలు అధికముగా కలిగియుండును. అక్కడక్కడా రెండవ వారంలో చిరుజల్లులు,కొన్నిప్రాంతాల యందు భారీగాలులతో కూడిన స్వల్ప వర్షములు పడును. ఆకస్మికముగా సానుకూల వర్షములు కురియగలవు.జూన్ చివరిలో చిరుజల్లులు, జూలై నెలలో ముఖ్యముగా మధ్యలో వర్షములు బాగా కురిసే అవకాశములు గలవు.

**ఆషాడమాసం:** ఈ మాసమందు వేడి, అధిక ఉక్కపోత వుండును. మేఘాడంబరము, కొన్ని జిల్లాయందు మెరుపులతో కూడిన జల్లులు ఉండి ఉండి కురియును. జూలై మధ్యలో మంచి వర్షములు వివిధ ప్రాంతములలో కురియును. వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉంటారు. నెలాఖరు తరువాత వర్షములు అధికముగా పడే అవకాశం. రైతులకు కొంతవరకు ఊరటగా నుండును.

**శ్రావణమాసం:** ఈ మాసమందు వర్షయోగములు ఆశించిన స్థాయి తక్కువ. కృష్ణ పక్షములో అధిక శాతములో వర్షములు కురియగలవు. శ్రావణ మాసంలో అప్రమత్తంగా ఉండాలి. సెప్టెంబర్ నెల మొదటి రెండు వారముల్లో అధికముగా ఆకస్మిక వర్షములు చికాకు కలిగిస్తాయి.

**భాద్రపదమాసం:** ఈ మాసమందు ముందు నుంచి వర్షములు సామాన్యము అనగా సాధారణ స్థాయి కన్నా ఎక్కువగా వుండును. అన్నిచోట్ల సాధారణ వర్షములు కురియగలవు. చివరి వారంలో సెప్టెంబర్ మూడు నాల్గు వారాల్లో మేఘవృతమై చిరుజల్లులు పడే అవకాశం.

**ఆశ్వయుజమాసం:** ఈ మాసమందు శుక్లపక్షం కన్నా కృష్ణ పక్షంలో కొన్ని ప్రాంతములలో ఆకాశము మేఘావృతమై వున్నప్పటికి అక్టోబర్ మూడో వారం తర్వాత చిరుజల్లులు పడే అవకాశములు. వర్షం కన్నా మబ్బులు అధికంగా ఉంటాయి. గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. ఆకాశము నిర్మలము. చాలాచోట్ల మంచు పడే అవకాశములు గలవు.

**కార్తీకమాసం:** ఈ మాసమునందు ముందు నుంచి కూడా పొడి వాతావరణం ఉంటుంది. వర్షములు అంతగాలేవు. కొంతవరకు అక్కడక్కడ చిరుజల్లులు కొరియను కురియుట, స్వచ్ఛమైన ఆకాశము, నెల మధ్యలో కొంత వర్షము, అల్పపీడమునమునకు అవకాశం. తూర్పు తీరప్రాంతములందు వర్షములు. మంచు ప్రభావం, మిగిలిన రోజులయందు వాతావరణము పొడిగా యుండును. కొంత చలిగాలులు, అడపాదడపా వర్షములు.

**మార్గశిరమాసం:** ఈ మాసమందు కొద్ది ప్రాంతముల వారికి సామాన్య వర్షపాతములు, మంచు అధికము వల్ల ఇబ్బందులు కలుగగలవు. తీరప్రాంతము లందున వర్షముల వల్ల ప్రజలకు ఇబ్బందులు గురికాగలరు. అయినప్పటికీ డిసెంబర్ రెండవ వారం నుండీ చలి బాగా ఉంటుంది. గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది.

**పుష్యమాసం:** ఈ మాసమందు వాతావరణము పొడిగా ఉంటుంది. ఆకాశంలో మబ్బులు అధికముగా నుండును. మంచు అధికముగా ఉండగలదు. చిరుజల్లులు పొడిగాలులు. జనవరి చివరి వారంలో కొన్నిప్రాంతముల యందు అకాల వర్షములు. ఫిబ్రవరి మొదటి వారంలో చిన్నపాటి వర్షములు ఉండగలవు.

**మాఘమాసం:** ఈ మాసమందు ఆకాశము చాలావరకు పొడిగా నిర్మలముగా ఉండును. రాత్రి పొగమంచు అధికముగా ఉండి ప్రజలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలుగజేయును. ముఖ్యముగాఈ నెలలో వర్షములు, భూకంపములు,ఆకాశమిలో ప్రమాదములు చికాకులు కలిగిస్తాయి.

**ఫాల్గుణమాసం:** ఈ మాసమందు వేడి అధికంగా ఉంటుంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా ఎక్కువ పెరుగుతాయి. మామూలు కన్నా ఎక్కువ స్థాయిలో ఎండతీవ్రతలు పెరుగుట, అనారోగ్యములు పెరిగే సూచనలు కనబడుచున్నవి. కొన్ని దేశముల యందు ప్రకృతి వైపరీత్యాలకు, వడగండ్ల వానలు సూచించుచున్నవి.

\+ + +

# గ్రహ దోషాలను నివారించే ఉగాది పచ్చడి

**ఉగాది** అనే పదమే తెలుగు పదం. దీనికి ప్రకృతి యుగాది. చాంద్రమానం ప్రకారం ఏర్పడినదే ఈ ఉగాది. గ్రహాలలో చంద్రుడు సౌమ్యుడు. ఇతనిని మెతకవాడు అనికూడా కొందరు పిలుస్తారు. సౌరమానం సూర్యుని గతిపై

ఆధారపడిన మాసం, సూర్యుడు కాంతి విషయంలో తీవ్రమైనవాడు. ఈ నేపథ్యంలో ఉగాదిలో గ్రహాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. యుగాది, ఉగాది ప్రకృతి వికృతులే. యుగమంటే జంట, సంఘజీవి మానవుడు జంట లేకుండా మనుగడ సాధించలేడు. అందుకే కాంలో జంటలను బాగా గుర్తించాడు. రాత్రి, పగలు, శుక్లపక్షం, ఉత్తరాయనం, దక్షిణాయనం ...

ఇలా ఇంకా లోతుగా ఆలోచిస్తే పంచవర్గాత్మక యుగంలో రెండు అధికమాసాలు. 60 సంవత్సరాల కాలంలో రెండు శని చారలు కనిపిస్తాయి. అలా యుగ శబ్దం కాలవాచిగా రూపొంది కలియుగం, ద్వాపరయుగం మొదలైనవి ఏర్పడ్డాయి.

**యుగాది అంటే ...**

చరిత్ర శాస్త్రజ్ఞులు, సాహిత్య పండితులు కూడా ఈ యుగ శబ్దాన్ని కాలవాచిగా ఉపయోగించారు. నన్నయ యుగం, గుప్తుల యుగం ఇత్యాదులు ఈ కోవకు చెందినవే. మొత్తమ్మీద యుగాది అంటే కాల పరిగణనలో ఒక ఆరంభ కాలం. ఏ పనికైజననా ఉత్తమ ఆరంభం, కార్యసిద్ధికి సంకేతం. వత్సరాదినాడు ఎంతశాతం కాలాన్ని ఆనందంగా గడపగలమో వత్సరమంతా ఆనందాన్ని అదే శాతంలో పంచుకుంటూ పెంచుకోవచ్చని సంప్రదాయం.

**పచ్చడి విశిష్టత ...**

ఉగాదినాడు ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానంచేసి మరలా మంగళస్నానం చేసి వస్త్రాభరణాలతో అలంకరించుకొని వినాయకుని, సరస్వతిని, నవగ్రహాలను, దైవజ్ఞుని పూజించి పంచాంగ శ్రవణం చేసి వేపపువ్వు, పటికబెల్లం, మామిడి ముక్కలు, చింతపండు, నెయ్యి, అరటిపండు, చెరకుముక్కలు, కొబ్బరి ముక్కలు వేసి చేసిన వేపపువ్వు పచ్చడిని నివేదించి స్వీకరించాలని సంప్రదాయం. ఇది ఆరోగరీత్యా చక్కని ఫలితానందించటమే కాకుండా గ్రహాలకు ఆధిపత్యంగల రుచుల మిళితం కావటం వలన గ్రహదోషాలను నివారించి సత్ఫలితాలను అందించటంలో కూడా సమర్థవంతమైనది.

**వేపపువ్వు ప్రత్యేకత ...**

వేపపువ్వు రక్తాన్ని పరిశుద్ధం చేస్తుంది. ఋతువుల మార్పువల్ల శరీరంలో వచ్చే మార్పులకు శరీరం ఇబ్బంది పడకుండా కాపాడుతుంది. వేపపువ్వులోని చేదు ఆ వృక్షంలోని మౌలిక గుణాలన్నింటినీ తనలో ఇముడ్చుకొని శరీరంలోని వాత, పిత్త, కఫాలను సమ ప్రకృతిలో ఉంచే శక్తి కలిగి ఉంది. జ్యోతిశ్శాస్త్రంలో వాత, పిత్త, కఫాల సమ ప్రకృతిగలవాడు బుధుడు. పటికబెల్లం గురు గ్రహానికి చెందిన ద్రవ్యం. ఇందులోని ఔషధగుణాలవల్ల ఆయుర్వేదంలో చాలా మందులకు దీనిని అనుపానంగా వాడతారు. గురుడు పూర్తి శుభ గ్రహం కావటంవలన మంచివాడు. అందరితోనూ కలిసిమెలిసి తిరుగుతూ అందరిలోని మంచిని వెలికితీయగలవాడు అయినట్లుగా అన్ని ఔషధములలోని మంచి లక్షణాలను వృద్ధి పొందించే లక్షణం ఈ పటికబెల్లంలో ఉంది.

**మామిడి ముక్కలు ...**

ఇందులో పులుపు, తీపి లక్షణాలుంటాయి. పులుపు శుక్రునికి ప్రతీక. శుక్రుడు సౌందర్యాధిపతి. చర్మం ఆరోగ్యవంతంగా ఉండటానికి ఇది ఉపకరిస్తుంది. అందులోని తీపి లక్షణం గురు గ్రహానికి చెందినది. వేసవి ఆరంభంలో శరీరారోగ్యాన్ని కాపాడటం, అధిక శక్తిని శరీరానికి అందించటంలో మామిడి విశిష్టమైనది. చింతపండు హయగ్రీవునకు ప్రీతి ప్రదమైనది. విశేషించి దీనికి అధిపతి శుక్రుడు. ఆలోచనాశక్తి పెంచటానికి,

ఆరోగ్యానికి ఇది మేలు చేస్తుంది. వేసవిలో ఇందులో ఉండే పులుపు ఆరోగ్యాన్నిస్తుంది. మానసిక ఆరోగ్యం కలవారికి చింతపండు తీవ్రమైన ఆలోచనను ఇంకా పెంచుతుందని వైద్యులు గుర్తించి వారికి దీనిని నిషేధిస్తున్నారు.

నెయ్యికి అధిపతి చంద్రుడు. మనస్సును ఉత్తేజపరచటంలో నెయ్యి ప్రధానపాత్ర వహిస్తుంది. అరటిపండు కూడా చంద్ర ప్రధానమైనదే. అరటిపండు శరీరానికి అవసరమైన సమగ్ర పౌష్టికాహారాన్ని అందిస్తుంది. చెరకు కుజునికి సంబంధించిన ద్రవ్యం. రక్తశుద్ధికి, ఉత్తేజానికి ఇది ఉపకరిస్తుంది. కొబ్బరి రవి చంద్రుల లక్షణాలను కలిగి ఉంటుంది. రవి ఆరోగ్యానికి, చంద్రుడు మనశ్శాంతికి కారణం కావటం మానసిక ఆరోగ్యానికి ఇవి తోడ్పడుతాయి. ఇలా మన సంప్రదాయంలో పండుగలు, పర్వదినాలు గ్రహ గమనాలపై ఆధారపడి ఏయే కాలాల్లో వాడదగిన పదార్థాలు ఆయా శాతాల్లో వాడి శారీరిక, మానసిక ఉత్తేజం పొందటానికి ఉపకరిస్తాయి.

**శ్రీ కృష్ణుడి బోధనలు ...**

**భగవద్గీతలో యుక్తాహార విహారస్య ... అంటాడు శ్రీకృష్ణుడు. కాలానికి తగిన ఆహారం తీసుకుంటే దుఃఖాన్ని తొలగించుకొని ఆనందాన్ని పొందవచ్చు. దాని అర్థం. జాతకంలో నడిచే దశకు అనుగుణమైన ఆహారాన్ని స్వీకరించి ఆరోగ్యాన్ని సమకూర్చుకునే వైద్య ప్రక్రియ జ్యోతిర్వైద్యం. ఏ కాలంలో పండే పంటలు ఆ కాలంలో స్వీకరించి ప్రకృతికి దగ్గరగా జీవించటం ప్రకృతి శాస్త్రంలోని ఆరోగ్య సూత్రం. మన పండుగలు ఈ అంశాలకు ప్రాధాన్య ఇస్తూ శారీరిక, మానసికారోగ్యాలను వృద్ధి చేస్తున్నాయి.**

✦ ✦ ✦

## పంచాంగ శ్రవణ ప్రయోజనం

చాంద్రమానం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమినాడు సంవత్సర ప్రారంభ సూచకంగా మనం ఎంతో ఆనందంగా ఉగాది పండుగను జరుపుకుంటున్నాం. అసలు మనం ఉగాది రోజున పాటించాల్సిన ధర్మాలు, విధులు మన పూర్వ ధర్మ శాస్త్రవేత్తలు ఎన్నడో నిర్ణయించారు. అందులోనే 'అభ్యంగన స్నానం... వేపపువ్వు పచ్చడిని భక్షించటం... పంచాగ శ్రవణం అనేవి ప్రధాన లక్ష్యాలు. ఈ అభ్యంగన స్నానంవల్ల శరీరదోషాలు నివారించబడతాయి. వేప ప్రసాదం తినటంవల్ల అంతర్గతంగా ఉన్న దోషాలు నివారించబడతాయి. మరి చివరిది, ముఖ్యమైనది అయిన "పంచాంగ శ్రవణం" మాత్రం వార్షిక ప్రణాళికగా ప్రత్యేకంగా కేటాయించబడినది.

అసలు చాంద్రమాన పద్ధతిలో గణించిన ఆ ఏడాదిని పరిస్థితుల ఆధారంగా ఆ సంవత్సరం ఎలా గడపాలో నిర్ణయించేది పంచాంగం. ఒకవిధంగా ఇది "ఇయర్ పాన్" వంటిది. పంచాంగంలో విశేషాలు తెలుసుకుంటున్నప్పుడు రెండు ప్రణాళికలు అవసరం.
1. దేశానికి సంబంధించి తీసుకోవలసిన నిర్ణయాలు. 2. వ్యక్తిగతంగా తెలుసుకోవలసినది. దానినిబట్టి తీసుకునే నిర్ణయాలు.

నవనాయకుల నిర్ణయం (రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి...) మొదలైనవారి గురించి తెలుసుకొని వ్యక్తి తన పరిధి, ఆదాయం, ఉద్యోగ, వ్యవసాయ వ్యవహారాలను, జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని, వర్షాదుల విశేషాల ద్వారా పంటలు ఎలా పండించుకోవాలి? అంటే అవసరమైన ధాన్యాలు పండించటమో... కొని దాచుకోవటమో జాగ్రత్త పడటం అవసరం. చిట్స్, షేర్స్, బంగారం మొదలైనవి కొనటానికి అనువైన కాలాలు నిర్ణయించుకోవటం... త్వరపడి నిర్ణయాలు తీసుకోకుండా జాతీయ ఆదాయాన్ని పెంచే దిశలో తమ ఆలోచనలు వృద్ధిచేసుకోవటం అవసరం.

ఇక వ్యక్తిగతమైన నిర్ణయాలు అసలు ఆ సంవత్సరం తన ఆదాయం, వ్యయం తెలుసుకొని గోచార రీత్యా ఎంత అనుకూలంగా ఉంది? ఏ గ్రహంవల్ల అనుకూలత ఉంది? ఏ గ్రహం ప్రతికూల ఫలితాలనిస్తుంది? ఆ సంవత్సరంలో ఏయే మాసాల్లో... ఏయే

రోజుల్లో ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, అసలు వివాహాది, శుభకార్యాలకు గ్రహస్థితి అనుకూలంగా వుందా? లేదా? ఏవిధంగా తాను జాగ్రత్తలు తీసుకొని ప్రవర్తించాలి? అని తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది.

ఈ సంవత్సరంలో వచ్చే మార్పులకు శరీరాన్ని, మనస్సును అన్నివిధాల అనుకూలంగా మార్చుకోవటానికి చేసే ప్రయత్నం ఒకవైపు, ఒకవేళ గ్రహస్థితి వ్యక్తిగతంగా తనకు అనుకూలంగా ఉన్నట్లయితే మంచి కార్యక్రమాలు నిర్వహించటానికి తక్కువ శ్రమతో నిరాటంకంగా, నిర్విరామంగా చేసే ప్రయత్నం ఇంకోవైపు ఉంటే వ్యక్తి తొందరగా అభివృద్ధి సాధిస్తారు.

ఇలాంటి విషయాలు తెసుకోవటమే అసలు పంచాంగ శ్రవణం ప్రధాన ఉద్దేశం. మంచిచెడ్డలు తెలుసుకొని ఈ సంవత్సరంలో దానికితగ్గ జాగ్రత్తలు తెలుసుకొని మరీ అడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంవత్సరం ప్రారంభంనాడే ఈ విషయాలు తెలుసుకోవటంవల్ల ఈ సంవత్సరాన్ని సరిగ్గా ప్లాన్ చేసుకొని సంవత్సరాన్ని సరిగ్గా ఉపయోగించుకొని తమ లక్ష్యాలను వృద్ధిపరచుకొని ఆనందకరమైన జీవితాన్ని పొందే అవకాశం ఉంది. అందుకే “ఇయర్ ప్లాన్” (వార్షిక ప్రణాళిక) మనకి పంచాంగ శ్రవణ లక్ష్యం అని అందరూ గుర్తించాలి.

**అంతేకాకుండా...**

**కన్యావనీ కాంచన దిగ్గ పౌనాంగనాం**
**సహస్రం సతతం ద్విజేభ్యః**
**దీత్వాఫలం యలభతే మానుష్యః**
**తత్త త్సలాన్యబ్ది ఫల విశ్వణ్యాన్**

దీని అర్థం... కన్య, భూమి, బంగారం, ఏనుగులు, గోవులు మొదలగువాటిని వేయింటిని ఉత్తమములైనవారిని దానం చేసినంత ఫలం పంచాంగ శ్రవణంవల్ల కలుగుతుంది.

పంచాంగ శ్రవణం వల్ల తిథి – సంపదను; వారంవల్ల ఆయుష్షు; నక్షత్రంవల్ల పాపహరం; యోగంవల్ల వ్యాధి నివృత్తి; కరణంవల్ల కార్యానుకూలత జరుగుతాయి.

పంచాగ శ్రవణం చేసినవారికి సూర్యభగవానుడు శౌర్యాన్ని, చంద్రుడు ఇంద్ర సమాన వైభవాన్ని, గురుడు సంపదను, కుజుడు శుభాన్ని, బుధుడు బుద్ధిని, శని ఐశ్వర్యాన్ని, రాహువు బాహుబలాన్ని, కేతువు కులాధిక్యాన్ని కలిగిస్తారు.

**అంతేకాక........**

**ఆయుర్వృద్ధిం పుత్ర పౌత్రాభివృద్ధిన్**
**నిత్యారోగ్యం సంపదం చాన పాయిామ్**
**అచ్ఛిన్న నాముత్య వానామ వాప్తిం**
**యత్యం త్యేతే వత్సరాదీక ముఖ్యం**

అంటే... ఆయుర్వృద్ధి, పుత్రపౌత్రాభివృద్ధి, ఆరోగ్యాన్ని, సంపదను, కళ్యాణ మహోత్సవాలను ఈ సం'త్సరం అధిపతులైన అన్ని గ్రహాలు ఇవ్వాలి. అంటే పంచాంగంవల్ల సంపద, శ్రేయస్సు, శత్రునాశనం, చెడ్డస్వప్నాలవల్ల కలిగే ఇబ్బందులు తొలగటం, గంగాస్నాన ఫలం, శోధన పుణ్యం, ఆయుష్షు పెరగటం, సంతానాభివృది అనే అంశాలు కలుగుతాయి.

మంచికాలంలో మంచిపనులు చేయటం, చెడ్డకాలంలో జాగ్రత్తులు తీసుకుంటే నిత్యం ఆనందం కలుగుతుంది. అలాగే అవసరానుకూలమైన దానాదులు చేయటంవల్ల పుణ్యం పెరిగి, మోక్షం పొందటం జరుగుతుంది అనే విశేషాలు ఈ క్రింది శ్లోకం ద్వారా తెలుస్తుంది.

**శ్రీ కల్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్నదోషారుహం**
**గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం**
**ఆయుర్వృర్ధన ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రాదం**
**నానాకర్మ సుసాధనం సముచితం పంచాంక మాకర్ణ్యతాం**

✦ ✦ ✦